RNI No. APTEL/2012/53127
TELANGANA VANI TELUGU DAILY

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక
The Voice of Telangana

Published From KARIMNAGAR, HYDERABAD, ADILABAD, NIZAMABAD, WARANGAL, KHAMMAM, NALGONDA.

సంపుటి: 16 | సంచిక : 51 | ఆదివారం 31. 5. 2026 | ఎడిటర్ : జెరిపోతుల సంపత్ | పేజీలు : 8 | వెల: 2.00

తెలంగాణ వాణి

విలేకరులు కావలెను

తెలంగాణ వాణి దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను. ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.

9182328292

## సీఎల్పీ నేతగా డీకే శివకుమార్ ఎన్నిక

- శనివారం సాయంత్రం విధాన సౌధలో జరిగిన సీఎల్పీ సమావేశం
- జూన్ 3న నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం
- బెంగళూరులోని లోక్‌భవన్ గ్లాస్ హౌస్‌లో ఏర్పాట్లు



## తెలంగాణ ఎడ్‌సెట్ ఫలితాలు విడుదల

హైదరాబాద్: తెలంగాణ ఎడ్‌సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, కాకతీయ విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య ప్రతాప్‌రెడ్డి ఈ ఫలితాలను వెల్లడించారు. ఎడ్‌సెట్ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 35,600 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 29,342 మంది హాజరయ్యారు. వీరిలో 28,446 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. 96.95శాతం ఉత్తీర్ణత నమోదైంది. బానోత్ అజిత్ సాయి ఎడ్‌సెట్‌లో మొదటి ర్యాంకు సాధించారు.

## CBSE మార్కుల గందరగోళంపై విద్యార్థుల పోరాటం స్ఫూర్తిదాయకం

### బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

- సీబీఎస్ఈ మార్కుల వ్యవహారంపై పోరాడుతున్న విద్యార్థులకు అభినందనలు
- ఈ వ్యవహారంపై కేంద్రం, విద్యాశాఖ మంత్రి సమాధానం చెప్పాలి
- ఇటువంటి వ్యవస్థపై దేశ భవిష్యత్తును నిర్మించలేం



## ‘అదే జరిగితే ఎన్నికల్లో పోటీ చేయం’

### భారత రాష్ట్ర సమితికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్

- తాము ఉచిత విద్యుత్ కొనసాగిస్తే.. బీఆర్ఎస్ ఎన్నికలకు దూరంగా ఉంటుందా?
- “అన్నదాతలకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకే రైతు డిస్కం ఏర్పాటు చేస్తున్నాం.
- మేం ఏడాదికి రూ.70 వేల కోట్లు అప్పు చేస్తే.. రూ.95 వేల కోట్ల అప్పు తీరుస్తున్నాం.



హైదరాబాద్ తెలంగాణ వాణి)
భారత రాష్ట్ర సమితికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మోటార్లకు మీటర్లు పెడితే, రైతులకు ఉచిత విద్యుత్ నిలిపివేస్తే.. తాము ఎన్నికల్లో పోటీ చేయబోమన్నారు. తాము ఉచిత విద్యుత్ కొనసాగిస్తే.. బీఆర్ఎస్ ఎన్నికలకు దూరంగా ఉంటుందా? అని సవాల్ విసిరారు. రైతుల ముసుగులో కేసీఆర్ రాజకీయ లబ్ధికి యత్నిస్తున్నారని ఆరోపించారు.“అన్నదాతలకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకే రైతు డిస్కం ఏర్పాటు చేస్తున్నాం. ఉచితంగా అందిస్తున్న విద్యుత్ వినియోగాన్ని దీనికి కనెక్ట్ చేస్తున్నాం. రైతు డిస్కంతో జవాబుదారీతనం పెరుగుతుంది. మేం ఏడాదికి రూ.70 వేల కోట్లు అప్పు చేస్తే.. రూ.95 వేల కోట్ల అప్పు తీరుస్తున్నాం. మేం తీరుస్తున్న అప్పుల గురించి హరీశ్‌రావు చెప్పడం లేదు. రూ.54 వేల కోట్లు అప్పులు తీసుకుంటామని ముందే చెప్పాం. ఎఫ్ఆర్‌బీఎం పరిధి దాటి అప్పులు చేయడానికి అనుమతి లేదు.

## తీవ్ర వడగాల్పులు..

- తెలంగాణలోని పలు జిల్లాలకు రెడ్ అలర్ట్
- గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు
- ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ జిల్లాలతో పాటు నిజామాబాద్, సిద్దిపేట, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు

## బాల్క సుమన్ అరెస్ట్..



- తెలంగాణ భవన్ వద్ద ఉద్రిక్తత
- పోలీసులతో బీఆర్ఎస్ కార్యకర్తలు వాగ్వాదానికి దిగడంతో ఉద్రిక్తత
- బాల్క సుమన్‌పై నాంపల్లి పీఎస్‌లో నాన్ బెయిలబుల్ కేసు
- కాంగ్రెస్ పాలకులు ఎమర్జెన్సీ రోజులను తలపిస్తున్నారు: బాల్క సుమన్

## విద్యావ్యవస్థను ప్రభుత్వం గాలికి వదిలేసింది

### డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్ రావు



యావత్ రైతాంగ భవిష్యత్తును నిర్ణయించే రైతు డిస్కం అంశంపై హైదరాబాద్‌లో ఏసీ రూముల్లో కూర్చొని నిర్ణయం తీసుకోవడం బాధాకరం అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఖచ్చితంగా 33 జిల్లాల్లో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించి రైతుల అభిప్రాయాలు తెలుసుకోవాలని సూచించారు. రైతు డిస్కమ్‌పై నిర్వహించిన ప్రజా అభిప్రాయ సేకరణలో టీఆర్ఎస్ తరపున కవిత తన వాదన వినిపించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు డిస్కమ్ పేరుతో ఈ ప్రభుత్వం రైతులను పచ్చి దగా చేస్తోందని నిజంగా ఈ నిర్ణయం మంచిదే అయితే ఆరు నెలల నుంచి ప్రభుత్వం ఎందుకు రహస్యంగా ఉంచిందని ప్రశ్నించారు. ఈ అంశాన్ని అసెంబ్లీలో ఎందుకు చర్చ పెట్టలేదని నిలదీశారు. ఇది నిజంగా రైతులకు మేలే చేసేదే అయిదే ఖచ్చితంగా ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి ప్రెస్ మీట్ పెట్టి చెప్పేవారని కానీ ఇదేమి జరగలేదన్నారు. రైతు పేరుతో డిస్కం పెట్టి వారిని ఈ ప్రభుత్వం మోసగించే ప్రయత్నం చేస్తోందన్నారు

హైదరాబాద్ తెలంగాణ వాణి)

## 111 జీవో రద్దే లక్ష్యం.. ఉచిత విద్య, వైద్యమే టీఆర్ఎస్ ధ్యేయం

### తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



## తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపుపై జూన్ 4న అఖిలపక్ష సమావేశం

- ఉద్యమకారులకు సముచిత గౌరవం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేగం
- తెలంగాణ రాష్ట్ర సాధనలో విశేష కృషి చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం తరపున తగిన గౌరవం
- పారదర్శకంగా అర్హుల జాబితా తయారీ



## రైతుల జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటం

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి
- రాష్ట్రంలో ధాన్యం సేకరణ అధ్వానం
- నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం



## విజయవంతంగా ఉచిత కంటి వైద్య పరీక్షలు

### నాగరాల గ్రామానికి చెందిన గుంటి చంద్రయ్య జ్ఞాపకార్థం



**వనపర్తి : మే 30, (తెలంగాణ వాణి ప్రతినిధి )**
వనపర్తి జిల్లా శ్రీరంగాపూరం మండలం నాగరాల గ్రామానికి చెందిన గుంటి చంద్రయ్య జ్ఞాపకార్థం బీఆర్ఎస్ పార్టీకి చెందిన గుంటి శివకుమార్ 1,2,3వ సెంటర్ లలో ఉండే గ్రామ ప్రజలకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించినారు. ఈ వైద్య పరీక్షలు వనపర్తి శ్రీ సాయి కంటి వైద్య హాస్పిటల్ వారు ఆంజనేయులు, రామకృష్ణ, శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ జి నిర్మల రాధాకృష్ణ, మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి, పరిశురాముడు, కుమారి శేఖర్, చరణ్,సిర్ల వెంకటస్వామి, గొల్ల రాముడు, గొల్ల బాబు,ఉప్పరి శాంతయ్య, ఆస్కని చంద్రాయుడు,అంగడి కృష్ణయ్య, గంటి రంగస్వామి సిర్ల నాగేష్ వంగూరు రామిరెడ్డి, వంగూరు శేఖర్ రెడ్డి,మందాపురం చంద్రాయుడు, గ్రామస్తులు పాల్గొనారు.మూడు సెంటర్లలో కలిపి ఇట్టి కార్యక్రమంలో 340 మందికి ఉచిత కంటి పరీక్షలు చేయడం జరిగిందని తెలిపారు.

## సిఐటియు 56వ వార్షికోత్సవం

### సత్యనారాయణపురంలో జెండా ఆవిష్కరణ



**చర్ల, మే 30 (తెలంగాణ వాణి)**
సిఐటియు 56వ వార్షికోత్సవం సందర్భంగా సత్యనారాయణపురం గ్రామంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు యం. విజయశీల ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. 1970లో స్థాపించబడిన సిఐటియు కార్మికుల హక్కుల కోసం అవిరళంగా పోరాడుతుందని ఆమె తెలిపారు. స్కీమ్ వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులు, అసంఘటిత కార్మికులకు సంఘాలు నెలకొల్పి హక్కుల కోసం పోరాడుతున్న ఏకైక సంఘం సిఐటియు అని పేర్కొన్నారు. లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26,000 అమలు చేయాలని, అన్ని రంగాల కార్మికులకు ప్రతి నెల మొదటి వారంలో జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రీప్రైమరీ విద్యను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారానే అమలు చేయాలని కోరారు. ఎన్నికల సమయంలో హామీలిచ్చి అధికారంలోకి వచ్చాక కార్మికుల సమస్యలు పరిష్కరించకపోవడాన్ని ఆమె తీవ్రంగా విమర్శించారు. కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆశా వర్కర్ల యూనియన్ నాయకురాలు అనుష జెండా ఎగురవేశారు. గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చర్ల అభివృద్ధిపై ఇన్‌చార్జి మంత్రితో తెల్లం వెంకట్రావు భేటీ



**చర్ల, మే 30 (తెలంగాణ వాణి)**
ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరితో భద్రాచలం నియోజకవర్గ ఎంఎల్ఏ తెల్లం వెంకట్రావు హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో సమావేశమయ్యారు. చర్ల మండల అభివృద్ధి సమస్యలు, మౌలిక సదుపాయాల కల్పనపై విస్తృతంగా చర్చించారు. భద్రాచలం నియోజకవర్గానికి ప్రత్యేక నిధుల కేటాయింపు, చర్ల మండలంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు తదితర కీలక డిమాండ్లను మండల నాయకులతో కలిసి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి వాకాటి శ్రీహరి స్పందిస్తూ, చర్ల మండలానికి ప్రత్యేక నిధులు కేటాయించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సెంట్రల్ లైటింగ్ విషయంలో సానుకూలంగా స్పందించి, త్వరలోనే ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. చర్ల మండల సర్వతోముఖాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధ్యక్షులు చీమలమరి మురళీకృష్ణ, పోలిన లంకరాజు, పొట్రూ బ్రహ్మానందరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎంపి వద్దిరాజు రవిచంద్ర చొరవతో చర్లలో 8 బోర్లు ప్రారంభం

### రెండో విడతలో మరిన్ని బోర్లు మంజూరు చేపిస్తామన్న మండల కన్వీనర్ తాతారావు



**చర్ల, మే 30 (తెలంగాణ వాణి)**
బీఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తమ నిధుల నుండి 12 లక్షల రూపాయలు వెచ్చించి చర్ల మండలంలో 8 బోర్లు మంజూరు చేశారు. వేసవిలో తీవ్రమైన నీటి సమస్యను పరిష్కరించేందుకు ఈ చర్య తీసుకున్నారు. శుక్రవారం మరియు శనివారం కలిపి మొత్తం 7 బోర్లు వేయడం పూర్తయింది. పూజరిగూడెం, లింగాపురంపాడు, కేశవపురం, కలివేరు సహా నాలుగు పంచాయతీలలో గ్రామ మహిళలు, పెద్దలు, సర్పంచులతో కొబ్బరికాయ కొట్టించి బోర్లను ప్రారంభించారు. వేసిన ప్రతి బోర్లో నీరు పడటంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ, "రెండో విడతలో మరిన్ని పంచాయతీలకు బోర్ల కోసం ఎంపీ గారికి ప్రతిపాదనలు పంపుతున్నాం" అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించడం లేదని, రెండు సంవత్సరాల్లో కేసీఆర్ పాలన తిరిగి వస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు కాకి అనిల్, తడికల బుల్లేబ్బాయి, బీఆర్ఎస్ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వరి కొయ్యలకు నిప్పు పెట్టకండి

- **పర్యావరణాన్ని పాడు చేయకండి**
- **జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ. కే నరసింహ**

**సూర్యాపేట మే 30 (తెలంగాణ వాణి జిల్లా బ్యూరో )**
రైతులు వరి పంట కోసిన తర్వాత పొలం పై ఉన్న వరి కొయ్యలను కాల్చడం వల్ల అనేక దుష్పరిణామాలు సంభవిస్తాయని, అందువల్ల ఎవరు వరి కొయ్యలను తగలబెట్టవద్దని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ విజ్ఞప్తి చేశారు. శనివారం అయన సూర్యాపేట మండలం కాసారాబాద్ గ్రామంలో వరి కొయ్యలను తగలబెట్టొద్దని రైతులకు అవగాహన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె.నరసింహాతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరికొయ్యలు తగలబెడితే భూమి సారవంతం కోల్పోతుందని, అనంతరం దుక్కి దున్నినప్పటికీ



గుల్లగా మారదని, దీనివల్ల పంట దిగుబడి తగ్గుతుందన్నారు. సాంద్రత పెంచుకునేందుకు అధిక ఎరువులు వాడాల్సి వస్తుందని ఆ భారం కూడా రైతుల పైన పడుతుందని తెలిపారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యంతో పాటు, రహదారులపై వెళ్లే వాహనదారులకు కూడా ఇబ్బందులు ఏర్పడతాయని, వరి కొయ్యల వల్ల పక్కన ఉన్న చెట్లు, ఇతర విలువైన వస్తువులు పరికరాలు తగలబడే అవకాశం ఉందని, వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని రైతులు ఎట్టి పరిస్థితులలో వరి కోయ్యలను తగలబెట్ట వద్దన్నారు. రైతులు వరికొయ్యలను తగలబెట్టకుండా ఉండేందుకుగాను వ్యవసాయ శాఖ ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ కె.నరసింహ మాట్లాడుతూ వరి కొయ్యలను పొలం పైన తగలబెట్టడం వల్ల పర్యావరణ సమతుల్యం దెబ్బతినడమే కాకుండా, భూములు సారవంతం కోల్పోతాయని, అందువల్ల ఎవరు తగలబెట్టవద్దని చెప్పారు . ఎవరైనా ఇలా వరి కొయ్యలు తగలబెట్టడం వల్ల ప్రమాదాల సంభవిస్తే అందుకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.కార్యక్రమం లో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, ఎసిపి ప్రసన్న కుమార్, తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపిడిఓ బాలకృష్ణ, ఎడిఎ జ్ఞానేశ్వరి, ఎ ఓ కృష్ణ సందీప్, సర్పంచ్ బూపాల్ రెడ్డి ఇతర అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డినెన్స్ ద్వారా ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు తీసుకురావాలి

### పలుస శంకర్ గౌడ్ జిల్లా అధ్యక్షులు సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా

**వనపర్తి : మే 30, (తెలంగాణ వాణి ప్రతినిధి)**
లక్షలాది మంది ఉపాధ్యాయులను ప్రభావితం చేస్తున్న టెట్ సమీక్షా పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పు విషయంలో వర్షకాల పార్ల మెంట్ సమావేశాలలో ఆర్డినెన్స్ ద్వారా దేశ వ్యాప్తంగా ఉన్న లక్షలాధి ఉపాధ్యాయులకు ఉపశమనం కలిగించాలని సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ కేంద్ర ప్రభుత్వంను కోరారు.ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్)కు సంబంధించిన సమీక్షా పిటిషన్‌పై గౌరవనీయ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు వల్ల ఇటీవల తలెత్తిన పరిణామాలపై తీవ్ర ఆందోళన, ఆవేదన వ్యక్తం చేస్తోంది. ఈ తీర్పు, సంవత్సరాలుగా అంకితభావంతో, చిత్తశుద్ధితో పాఠశాలల్లో సేవలందిస్తున్న దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది ఉపాధ్యాయులలో విస్తృత అసంతృప్తిని, తీవ్రమైన మనోవేదనను సృష్టించింది. ప్రస్తుత ఉపాధ్యా యులు, ప్రభుత్వ నియమాలు మరియు నోటిఫికేషన్ల ప్రకారం సమర్థ అధికారులచే నిర్వహించబడిన సరైన ప్రక్రి యను అనుసరించి నియమించబడ్డారు. వారిలో చాలామంది తమ జీవితంలోని అత్యంత కీలకమైన సంవత్సరాలను విద్యా వ్యవస్థను బలోపేతం చేయడానికి, గ్రామీణ, పట్టణ వెనుకబడిన ప్రాంతాలలోని విద్యార్థులకు సమా నంగా సేవ చేయడానికి అంకితం చేశారు.



లక్షలాది మంది ఉపాధ్యాయులు సంవత్సరాల తరబడి సేవ చేసినప్పటికీ, ప్రస్తుత చట్టపరమైన పరిస్థితి కారణంగా పూడ్చలేని నష్టాన్ని చవిచూసే అవకాశం ఉంది.వారి సేవా నిబంధనల చుట్టూ నెలకొన్న ఆకస్మిక అనిశ్చితి, పాఠశాలల పనితీరును, మొత్తం విద్యా వాతావరణాన్ని ప్రతికూలంగా ప్రభావితం చేస్తుంది.ఈ సమస్య మానవతా, పరిపాలనా స్వభావం కలది, అందువల్ల దీనికి ప్రభుత్వం నుండి తక్షణ జోక్యం అవసరం.గతంలో ఇలాంటి పరిస్థితులను, ఉద్యోగులను రక్షించడానికి, సంస్థాగత స్థిరత్వాన్ని కాపాడటానికి విస్తృత ప్రజా ప్రయోజనాల దృష్ట్యా శాసనపరమైన చర్యల ద్వారా పరిష్కరించడం జరిగిందని శంకర్ గౌడ్ అన్నారు.రాబోయే పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలో తగిన ఆర్డినెన్స్ లేదా శాసన సవరణను తీసుకురావడం ద్వారా ప్రభావిత ఉపాధ్యా యులకు ఉపశమనం కల్పించడానికి తక్షణ చర్యలు తీసుకో వాలని భారత ప్రభుత్వాన్ని కోరతున్నాము. అటువంటి చర్య విద్యా రంగంలో కొనసాగింపు, స్థిరత్వాన్ని నిర్ధారిస్తూనే ఉపాధ్యా యుల ప్రయోజ నాలను కాపాడుతుంది.ఉపాధ్యాయ వర్గం యొక్క ఆందోళనల పట్ల సున్నితంగా ఉండే ప్రభుత్వం, ఈ విషయంలో కరుణతో నిశ్చయంగా వ్యవహరిస్తుందని విశ్వసిస్తున్నాము. ఉపాధ్యాయ వృత్తి ఎల్లప్పుడూ దేశ నిర్మాణానికి కటుబడి ఉంది వారికి న్యాయం, భద్రత లభించాలి.అయితే, లక్షలాది మంది బాధిత ఉపాధ్యాయులకు సకాలంలో ఉపశమనం కల్పించ కపోతే, వారు తమ హక్కులు, జీవనోపాధిని కొల్పోవల్సి వస్తుంది. కావున కేంద్ర ప్రభుత్వం వచ్చే పార్లమెంట్ సమావేశాలలో ఆర్డినెన్స్ ద్వారా లక్షల మంది ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహింపు తీసుకురావాలి అని కోరారు.

## 'అమ్మ మాట - అంగన్‌వాడీ బాట'ను విజయవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, మే : 30 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారుల సమగ్ర ఆరోగ్యం, పోషణే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన "అమ్మ మాట - అంగన్‌వాడీ బాట" కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా పిలుపునిచ్చారు. శనివారం స్థానిక రిక్షా కాలనీ నందు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "అమ్మ మాట - అంగన్‌వాడీ బాట" కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లభించే విభిన్న సేవలను గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకునేలా అధికారులు విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. అంగన్‌వాడీ కేంద్రాలు మన పిల్లల ప్రగతికి పునాది అని, చిన్నారుల ఉజ్వల భవిష్యత్తుకు, తల్లుల సంరక్షణకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని స్పష్టం చేశారు. "అమ్మ మాట - అంగన్‌వాడీ బాట" పథకం ద్వారా లబ్ధిదారులకు అందుతున్న సేవల ప్రాధాన్యతను వివరించారు. గర్భిణీ స్త్రీలకు గర్భధారణ సమయం నుండి తల్లీ,



బిడ్డ ఆరోగ్యంగా ఉండేందుకు అవసరమైన సంపూర్ణ పౌష్టికాహారాన్ని, బలాన్నిచ్చే ఆహార పదార్థాలను అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా లోపం లేకుండా అందించాలని పేర్కొన్నారు. అలాగే, ప్రసవానంతరం తల్లులు త్వరగా కోలుకోవడానికి, శిశువుకు అవసరమైన తల్లిపాలు సక్రమంగా అందేలా బాలింతలకు అవసరమైన ప్రత్యేక ఆరోగ్య సేవలను, పోషకాహారాన్ని సమకూర్చడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. మరోవైపు, 6 నెలల వయస్సు నుండి 6 సంవత్సరాల లోపు ఉన్న చిన్న పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడేలా రుచికరమైన, పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ప్రతిరోజూ నిబంధనల ప్రకారం పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. చిన్నారులలో విద్యా పునాది బలంగా ఉండాలని, అందుకు అంగన్‌వాడీ కేంద్రాలలో ఆటపాటలతో కూడిన నాణ్యమైన ప్రీ-స్కూల్ (పూర్వ ప్రాథమిక) విద్యను పక్కాగా అమలు చేయాలన్నారు. వీటితో పాటు, చిన్నారులను ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షించడానికి సకాలంలో వేయాల్సిన అన్ని రకాల టీకాలను (ఇమ్యునైజేషన్), క్రమబద్ధమైన ఆరోగ్య పరీక్షలను వైద్య శాఖ సమన్వయంతో ఉచితంగా నిర్వహించాలని సూచించారు. బాలల సమగ్ర అభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు ఒక బలమైన పునాదిగా పనిచేస్తూ, ఆరోగ్యకరమైన బాల్యానికి బాటలు వేయాలని ఆకాంక్షించారు. 'తెలంగాణ రైజింగ్' సంకల్పంలో భాగంగా సాగుతున్న ఈ సేవలలో ఏవైనా లోపాలున్నా, లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనా ప్రభుత్వ ఉచిత చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్: 1098 ను (24 గంటలు) సంప్రదించవచ్చని తెలియజేశారు.ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలోని పిల్లలకు కలెక్టర్ చేతుల మీదుగా ఆంగవాడి యూనిఫారం లను, 'విద్యా ఆరంభ సర్టిఫికెట్లను' అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి మిల్కా, వార్డ్ కౌన్సిలర్ స్వాతి మంగేష్ దేవతలే, స్థానిక అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, పోషకులు, చిన్నారులు పాల్గొన్నారు.

## ధాన్యం అన్‌లోడింగ్‌ను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి: జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

- **సాత్ గావ్, నగర్ గ్రామాల్లోని రైస్ మిల్లుల్లో కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు**
- **ఆధునిక యంత్రాల వినియోగంపై యాజమాన్యాలకు సూచనలు**
- **అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశం**

**నిర్మల్, మే:30(తెలంగాణ వాణి ప్రతినిధి)**
జిల్లాలో ధాన్యం కొనుగోలు, అన్‌లోడింగ్ ప్రక్రియను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ ఎక్కడా జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. శనివారం లోకేశ్వరం మండలంలోని సాత్ గావ్, నగర్ గ్రామాల్లో ఉన్న రైస్ మిల్లులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి, క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను సమీక్షించారు. సాత్ గావ్ గ్రామంలోని



శ్రీదుర్గా రైస్ మిల్లును సందర్శించిన కలెక్టర్, అక్కడ యంత్రాల సహాయంతో జరుగుతున్న ధాన్యం అన్‌లోడింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక యంత్రాల వినియోగం ద్వారా తక్కువ సమయంలో, తక్కువ మంది హమాలీలతో అధిక పరిమాణంలో ధాన్యం సంచులను అన్‌లోడ్ చేయవచ్చని పేర్కొన్నారు. జిల్లాలోని ఇతర రైస్ మిల్లుల యాజమాన్యాలు కూడా ఇటువంటి అధునాతన యంత్రాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తనిఖీల సందర్భంగా మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాల సంఖ్య, మిల్లుల నిల్వ సామర్థ్యం, ఇప్పటివరకు అన్‌లోడ్ చేసిన ధాన్యం పరిమాణం, ప్రస్తుతం పనిచేస్తున్న హమాలీల సంఖ్య తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. లారీల ద్వారా వచ్చే ధాన్యాన్ని వెంటవెంటనే అన్‌లోడ్ చేస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం నగర్ గ్రామంలోని రైస్ మిల్లును సందర్శించిన కలెక్టర్, ధాన్యం నిల్వకు అవసరమైన ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని యాజమాన్యాన్ని ఆదేశించారు. తగిన సంఖ్యలో హమాలీలను అందుబాటులో ఉంచి అన్‌లోడింగ్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, లోకేశ్వరం తహసిల్దార్ సూర్యారావు తదితర అధికారులు, పాల్గొన్నారు.

## కొమురవెల్లి లో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయండి

- **ఉపాధి హామీ రక్షణకై కూలీలు ఉద్యమించాలి**
- **తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు తాడూరి రవీందర్**

**కొమురవెల్లి మే. 30(తెలంగాణ వాణి ప్రతినిధి)**
సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలం మర్రి ముచ్చాల గ్రామంలో ఉపాధి హామీ కార్మికులతో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల 10వ తేదీన కొమురవెల్లి మండల కేంద్రంలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాడూరి రవీందర్ ఉపాధి హామీ రక్షణ కోసం ఉపాధి కూలీల, వ్యవసాయ కూలీల సమస్యలు పరిష్కారం కోసం, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పోరాడి సాధించుకున్న జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసే విధంగా పథకం పేరు మార్చి



విబీజీ రాంజీ పేరుతో బడ్జెట్లో కేటాయింపులు తగ్గించి ఉపాధిని పేదలకు దూరం చేసే విధానాలను తీసుకొస్తుందని, ఉదయం మధ్యాహ్నం రెండు సార్లు ఫోటోలు అప్లోడ్ చేయడం, సాంకేతిక సమస్యలతో హాజరు పడకపోవడం పని దినాలు పెంచకపోవడం అనేక ఇబ్బందుల గురి చేస్తూ కూలీలలు ఉపాధి హామీకి దూరం చేసే కుట్రలు చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ పేదలుగా ఉన్న వ్యవసాయ కూలీలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేక అర్హులైన వారందరికీ కూడా పెన్షన్లు అందడం లేదని రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు 12 వేల రూపాయలు ఇస్తామని అనేక రకాల హామీలు ఇచ్చి పేదలను మభ్యపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రానున్న కాలంలో వ్యవసాయ కార్మికులకు అండగా బలమైన ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పసిగంటి బాలరాజు పాకనాటి బాలు భూపాల్ బాలయ్య జే కనుకయ్య ఎస్ శ్రీనివాస్ చంద్రం చిలుక లక్ష్మి నర్సవ్వ సత్తవ్వ బుచవ్వ తదితరులు పాల్గొన్నారు.



ఈవీఎం గోదాం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.

**నిర్మల్, మే:30(తెలంగాణ వాణి ప్రతినిధి)**

కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా శనివారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను తనిఖీ చేశారు. సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు. పోలీసు సిబ్బంది నిరంతరం సీసీ కెమెరాలు పర్యవేక్షణతో మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. సిబ్బంది పటిష్ట అగ్నిమాపక వ్యవస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలన్నారు.ఈ తనిఖీలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, అధికారులు రాజశ్రీ, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఆలయ ఉద్యోగులకు ఆత్మీయ అభినందనలు




**కొమురవెల్లి.మే.30 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండల కేంద్రంలోని శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానంలో సుదీర్ఘకాలం పాటు విశిష్ట సేవలందించి పదవీ విరమణ పొందుతున్న స్థానాచార్యులు పడిగన్న బాలమణి--మల్లయ్య మరియు సహాయ కార్యనిర్వహణాధికారి రమాదేవి--సుదర్శన్ గౌడ్ కు ఆత్మీయ అభినందన సభ ఘనంగా నిర్వహించారు. సిద్దిపేట జిల్లా కొమురవెల్లిలోని శ్రీ మల్లికార్జున గార్డెన్స్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఆలయ అధికారులు, సిబ్బంది, భక్తులు మరియు అభిమానులు పాల్గొని పదవీ విరమణ పొందుతున్న అధికారులను ఘనంగా సన్మానించారు. వారి ఉద్యోగ జీవితంలో దేవస్థాన అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సేవలు అందించడంలో చేసిన కృషిని కొనియాడారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా లింగ బలిజ సమాజం అధ్యక్షులు ఠ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ మాట్లాడుతూ, తమ విధులను నిబద్ధతతో, నిజాయితీతో నిర్వహించి ఆలయానికి మంచి పేరు తీసుకువచ్చిన వారి సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమేనని, సమాజ సేవకు కాదని పేర్కొంటూ, రాబోయే రోజుల్లో కూడా ప్రజలకు మార్గదర్శకులుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే/ఎమ్మెల్సీ రాజలింగం , దేవాలయ మాజీ చైర్మన్ గంగం నరసింహారెడ్డి , దేవాలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్ , ఆలయ ఏఈఓ బుద్ధి శ్రీనివాస్ పాల్గొని పదవీ విరమణ పొందుతున్న అధికారులను శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, పదవీ విరమణ పొందిన పడిగన్న బాలమణి--మల్లయ్య మరియు శ్రీమతి రమాదేవి--సుదర్శన్ గౌడ్ శేష జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పత్రిక మీడియా మిత్రులు దేవస్థాన సిబ్బంది, అభిమానులు, బంధుమిత్రులు మరియు పలువురు ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ప్రమోద్



**సంగారెడ్డి, మే 30(తెలంగాణ వాణి ప్రతినిధి)**

తెలంగాణ ఉద్యమకారుల సంగం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడి గా బేగరి ప్రమోద్ నియమితులయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కమిటీ నాపై విశ్వాసం ఉంచి నన్ను సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు,తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తాను. జిల్లాలోని ఉద్యమకారులను ఏకం చేసి సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి నా వంతు కృషి అందిస్తానుఅని ఈ సందర్భంగా నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పూస శ్రీనివాస్ గారికి, రాష్ట్ర కమిటీ సభ్యులకు మరియు సంఘ నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల గౌరవం, సంక్షేమం మరియు వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంకితభావంతో పనిచేస్తాననిఅన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ప్రమోద్

**సంగారెడ్డి, మే 30(తెలంగాణ వాణి ప్రతినిధి)**



తెలంగాణ ఉద్యమకారుల సంగం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడి గా బేగరి ప్రమోద్ నియమితులయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కమిటీ నాపై విశ్వాసం ఉంచి నన్ను సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు,తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తాను. జిల్లాలోని ఉద్యమకారులను ఏకం చేసి సంఘాన్ని మరింత బలోపేతం చేయడానికి నా వంతు కృషి అందిస్తానుఅని ఈ సందర్భంగా నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీ పూస శ్రీనివాస్ గారికి, రాష్ట్ర కమిటీ సభ్యులకు మరియు సంఘ నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ ఉద్యమకారుల గౌరవం, సంక్షేమం మరియు వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం అంకితభావంతో పనిచేస్తాననిఅన్నారు.

# మక్కల కొనుగోళ్లలో రాష్ట్రంలో అగ్రస్థానంలో నిర్మల్ జిల్లా -- వరి కొనుగోళ్లు కూడా వేగవంతం

### ప్రతి గింజను కొనుగోలు చేస్తాం -- రైతులు

### ఆందోళన చెందవద్దు: జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



**నిర్మల్, మే:30(తెలంగాణ వాణి ప్రతినిధి)**

జిల్లాలో యాసంగి సీజన్‌కు సంబంధించిన మక్కలు, వరి, జొన్నల కొనుగోళ్ల రవాణా ప్రక్రియలు వేగవంతంగా కొనసాగుతున్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. ’నివారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోళ్లపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మొక్కజొన్న, వరి, జొన్నల కొనుగోలు ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని అన్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో కొనుగోళ్లను నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు.

**మక్కల కొనుగోళ్లలో రికార్డు**

మే 31 నాటికి 1.10 లక్షల మెట్రిక్ టన్నుల మక్కలను కొనుగోలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నప్పటికీ, ప్రభుత్వ మద్దతు ధర క్వింటాలుకు రూ.2,400 ఉండటంతో రైతులు పెద్ద ఎత్తున కొనుగోలు కేంద్రాలకు పంటను తీసుకువచ్చారని తెలిపారు. బహిరంగ మార్కెట్లో క్వింటాలుకు రూ.1,700--1,800 మాత్రమే లభిస్తుండగా, ప్రభుత్వ కొనుగోళ్ల ద్వారా రైతులకు అధిక లాభం చేకూరిందన్నారు.

రైతుల విజ్ఞప్తి మేరకు కేంద్రాలకు వచ్చిన ప్రతి గింజను కొనుగోలు చేయడం ద్వారా మే 30 నాటికే 1.61 లక్షల మెట్రిక్ టన్నుల మక్కల కొనుగోలు పూర్తిచేసి రాష్ట్రంలోనే నిర్మల్ జిల్లా అగ్రస్థానంలో నిలిచిందని కలెక్టర్ పేర్కొన్నారు.

**మక్కల రవాణా శరవేగం**

ఇప్పటివరకు 1.34 లక్షల మెట్రిక్ టన్నుల మక్కలను గోదాములకు తరలించగా, సుమారు 30 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే కేంద్రాల్లో మిగిలి ఉన్నాయని తెలిపారు. రోజుకు 5 నుంచి 6 వేల మెట్రిక్ టన్నుల చొప్పున రవాణా కొనసాగుతోందని, జూన్ 2 నాటికి ఈ ప్రక్రియ పూర్తవుతుందని వెల్లడించారు.వర్షాల నేపథ్యంలో మక్కలు తడిసి మొలకెత్తే ప్రమాదం ఉన్నందున వరి కంటే మక్కల రవాణాకే ప్రాధాన్యత ఇస్తున్నామని, ఒక్క కిలో కూడా నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

**వరి కొనుగోళ్లు ముమ్మరం**

జిల్లాలో 1.80 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యం కాగా, ఇప్పటివరకు 1.08 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. గతేడాది కూడా ఇదే స్థాయిలో కొనుగోళ్లు జరిగాయని గుర్తు చేశారు.ఇప్పటివరకు 80 నుంచి 85 వేల మెట్రిక్ టన్నుల వరిని గోదాములకు తరలించామని, ప్రస్తుతం రోజుకు 6 నుంచి 7 వేల మెట్రిక్ టన్నుల వరి రవాణా జరుగుతోందన్నారు. మక్కల రవాణా పూర్తయిన తర్వాత అదనపు లారీలు, హమాలీలను వరి రవాణాకు వినియోగించి రోజువారీ సామర్థ్యాన్ని 9 వేల మెట్రిక్ టన్నుల వరకు పెంచుతామని తెలిపారు.

**వర్షాలపై ముందస్తు చర్యలు**

రుతుపవనాల ప్రభావంతో వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రోడ్లపై, లోతట్టు ప్రాంతాల్లో నిల్వ ఉన్న ధాన్యాన్ని గుర్తించి రక్షణ చర్యలు చేపట్టామని, ఇప్పటివరకు ఒక్క బస్తా ధాన్యం కూడా తడవలేదని చెప్పారు.

ఒకవేళ భారీ వర్షాలు కురిసినా ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎలాంటి భయాందోళనలకు గురికావద్దని స్పష్టం చేశారు.

**జొన్నల కొనుగోళ్లకు సన్నద్ధం**

జిల్లాలో జొన్నల కొనుగోలు కోసం 13 కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మక్కల కొనుగోళ్లు పూర్తయిన వెంటనే జొన్నల కొనుగోళ్లను ముమ్మరం చేయనున్నట్లు చెప్పారు. క్వింటాలుకు రూ.3,700 మద్దతు ధరతో మార్క్‌ఫెడ్ ద్వారా 35 వేల నుంచి 40 వేల మెట్రిక్ టన్నుల జొన్నల కొనుగోళ్లు చేపట్టనున్నట్లు వెల్లడించారు.జొన్నల నిల్వ కోసం ఇప్పటికే 20 నుంచి 25 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను సిద్ధం చేశామని, జూన్ 10 లేదా 11 నాటికి కొనుగోళ్లు, రవాణా పూర్తవుతాయని తెలిపారు.

**గోదాముల సామర్థ్యం పెంపు**

భారీ స్థాయిలో పంట కొనుగోళ్లు జరుగుతున్న నేపథ్యంలో గోదాముల కొరత తలెత్తకుండా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 1.90 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. లోకేశ్వరం, కడెం మండలాల్లో అదనపు గోదాములను గుర్తించి వినియోగంలోకి తీసుకువచ్చామని, రైతుల పంట భద్రతకు పూర్తి స్థాయిలో చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, మార్క్‌ఫెడ్ డీఎం మహేష్, డిపిఆర్ఓ విష్ణువర్ధన్, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలి

### పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి

### భానూరులో ఘనంగా ప్రారంభమైన పి పి ఆర్ వాలీబాల్ టోర్నమెంట్



**పటాన్ చెరు, మే 30, (తెలంగాణ వాణి రిపోర్టర్):**

నేటి తరం యువత క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి సూచించారు. పటాన్చెరు మండలం భానురు గ్రామంలో ఏర్పాటు చేసిన పి పి ఆర్ వాలీబాల్ టోర్నమెంట్ ను శనివారం ఉదయం ఎమ్మెల్యే జిఎంఆర్ లాంచనగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసానికి కూడా దోహదపడతాయని తెలిపారు. నేటి ఆధునిక జీవన శైలిలో యువత ఎక్కువ సమయం మొబైల్ ఫోన్లు, సామాజిక మాధ్యమాలకే పరిమితం కాకుండా క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనాన్ని అలవర్చుకోవాలని సూచించారు. క్రీడా స్ఫూర్తి యువతలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, జట్టు భావనను పెంపొందిస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా క్రీడ మైదానాలు ఏర్పాటు చేయడంతో పాటు వివిధ అంశాల్లో క్రీడా పోటీలు నిర్వహిస్తూ క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తున్నామని తెలి పారు. క్రీడా సదుపాయాలను సద్వినియోగం చేసుకొని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా కృషి చేయాలని కోరారు. ప్రతి విద్యార్థి తన రోజువారీ జీవితంలో కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, కృష్ణ యాదవ్, శ్యాంసుందర్ రెడ్డి, క్రీడాకారులు, క్రీడా పోటీల నిర్వాహకులు పాల్గొన్నారు.

# గొప్ప పరిపాలన దక్షుడు ఛత్రపతి శివాజీ మహారాజ్

- పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి
- సుల్తాన్పూర్ లో 10 లక్షల రూపాయల సొంత నిధులతో శివాజీ విగ్రహావిష్కరణ



**పటాన్ చెరు, మే 30, (తెలంగాణ వాణి రిపోర్టర్):**

నేటి యువతరానికి స్ఫూర్తి ప్రదాత అయిన చత్రపతి శివాజీ మహారాజ్ గొప్ప పరిపాలనదక్షుడని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్పూర్ డివిజన్ పరిధిలోని సుల్తాన్పూర్ గ్రామంలో 10 లక్షల రూపాయల సొంత నిధులతో ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని శుక్రవారం సాయంత్రం వేలాది మంది ప్రజల సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... శివాజీ మహారాజ్ గొప్ప పోరాటయోధుడు గానే కాకుండా గొప్ప పరిపాలనాదక్షుడుగా పేరు పొందారని అన్నారు. చరిత్రలో గొప్ప నాయకులుగా కీర్తించబడ్డ మహనీయుల విగ్రహాలను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. వారి చరిత్రను, చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను నేటి తరానికి తెలియజేయడమే ప్రధాన ఉద్దేశం అన్నారు. పటాన్ చెరు నియోజక వర్గంలో శివాజీ విగ్రహాల ఏర్పాటుకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. యువత పెడదారి పట్టకుండా దేశ భవిష్యత్తు నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ సర్పంచులు పట్నం రాజు, భాస్కర్ గౌడ్, పాండు, సీనియర్ నాయకులు మల్లేష్, శ్రీకాంత్, శివాజీ మహారాజ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు గణేష్, గ్రామ పుర ప్రముఖులు, యువత పాల్గొన్నారు.

# చట్టాలపై యువత అవగాహన కలిగి ఉండాలి

- సోషల్ మీడియాను విద్యాభివృద్ధి కొరకు మాత్రమే ఉపయోగించాలి
- యువత,విద్యార్థినులు ప్రశ్నించే సామర్థ్యం పెంపొందించుకోవాలి
- 'స్నేహ' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్




**జగిత్యాల: మే 30 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం జగిత్యాల జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో స్నేహ కార్యక్రమం నిర్వహించగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ యువత, బాలికలు తమ హక్కులు, చట్టాలు మరియు ప్రభుత్వ సంక్షేమ పథకాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సమాజంలో మహిళల భద్రత, గౌరవం మరియు సమాన అవకాశాల కోసం ప్రభుత్వం అనేక చట్టాలు, పథకాలను అమలు చేస్తోందని, వాటి గురించి తెలుసుకోవడం ప్రతి బాలిక బాధ్యత అని అన్నారు. ప్రస్తుతం సోషల్ మీడియా ప్రభావం అధికంగా ఉన్న నేపథ్యంలో యువత, బాలికలు విద్యాభివృద్ధి, నైపుణ్యాల పెంపుదల, వ్యక్తిత్వ వికాసానికి మాత్రమే సోషల్ మీడియాను ఉపయోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. సోషల్ మీడియా ద్వారా వచ్చే అసత్య ప్రచారాలు, తప్పుడు సమాచారానికి దూరంగా ఉండాలని, సాంకేతిక పరిజ్ఞానాన్ని సానుకూల దృక్పథంతో వినియోగించాలని తెలిపారు. విద్యార్థినులు నిర్భయంగా ప్రశ్నించే అలవాటు పెంపొందించుకోవాలని, ప్రశ్నించడం ద్వారా జ్ఞానం పెరుగుతుందని అన్నారు. ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యాన్ని అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.బాల్య వివాహాలు, లింగ వివక్ష, సైబర్ నేరాలు, మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కలిగి ఉండడం అవసరమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు అధికారులు బాలికల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రభుత్వం 33 శాతం రిజర్వేషన్ మహిళలకు కలిపిస్తున్న నేపథ్యంలో యువ బాలికలు గ్రామ స్థాయి నుండి కేంద్ర స్థాయి రాజకీయాల వరకు అవగాహనా చేసుకోవాలన్నారు. అదేవిధంగా అసెంబ్లీ, పార్లమెంట్ సమావేశాల్లో ప్రజాప్రతినిధులు మాట్లాడే తీరును నిశితంగా గమనించాలని అన్నారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, ప్రతి బాలిక ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని విద్య, ఉపాధి, సేవా రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి రఘువరన్, సంబంధిత అధికారులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఉద్యోగ విరమణ పొందిన ఏఎస్సై కి ఎస్పి సత్కారం.

**జగిత్యాల: మే 30 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

పోలీస్ శాఖలో సుమారు 37 సంవత్సరాల పాటు విశిష్ట సేవలు అందించి, ప్రస్తుతం జగిత్యాల పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందుతున్న ఏఎస్సై మహమ్మద్ రహూఫ్ ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పూలమాల వేసి, శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ ఉద్యోగం అనేది కేవలం విధి నిర్వహణ మాత్రమే కాకుండా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే బాధ్యత అని, ఆ బాధ్యతను మహమ్మద్ రహూఫ్ విజయవంతంగా నిర్వర్తించారని ఎస్పీ తెలిపారు.విధి నిర్వహణలో ఆయన చూపిన క్రమశిక్షణ, నిబద్ధత యువ పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు .ఉద్యోగ విరమణ అనేది సేవా జీవితానికి ముగింపు మాత్రమేనని, జీవితంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం అని పేర్కొన్న ఎస్పీ ఇకపై కుటుంబ సభ్యులతో మరింత సమయం గడుపుతూ ఆరోగ్యవంతమైన, ఆనందభరితమైన జీవితం గడపాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ సైదులు,సిబ్బంది పాల్గొని మహమ్మద్ రహూఫ్ కి శుభాకాంక్షలు తెలిపారు.

## యశ్వంతరావు పేట పాటి చెరువు కట్టు కాలువ పూడిక పని వేగవంతం



**జగిత్యాల బుగ్గారం 30 మే (తెలంగాణ వాణి విలేకరి )**

జగిత్యాల జిల్లా బుగ్గారం మండలం యశ్వంతరావు పేట పాటి చెరువు కట్ట కాలువ పూడిక పని 37.45 లక్షలు విలువ గల పని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు టెండర్ యాజమాన్యాలు శంకుస్థాపన చేసిన వారం రోజులకే వర్కు ప్రారంభం చేసి పూడిక కాల్వకు ఇరువైపుల చెత్త చెదారం చెట్లు గుర్రపు డెక్క లాంటి కాలువ నిండుగా నిండుకొని ఉన్నటువంటి పనిని వేగవంతంగా చేయడం యశ్వంతరావు పేట రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కాని, ఇదే ఎస్ ఆర్ ఎస్ పి కింద ఉన్నటువంటి పిల్ల కాలువ చింతలకాడిమోరి ఊర్లో నుండి 300 ఎకరాలకు పారే అటు వంటి కాలువ కూడా మంత్రి వారు శుద్ధి చేపిస్తే బాగుంటుంది అని రైతులు కోరుకుంటున్నారు. గత ప్రభుత్వానికి కూడా ఈ కాల్వ గురించి ఎన్నిసార్లు తెలియజేసిన పట్టించుకోని పరిస్థితి ఏర్పడ్డది కాబట్టి,ఈ కాలువపై ఇప్పటి స్థానిక మంత్రి లక్ష్మణ్ కుమార్ వారైనా దృష్టి సాదించి ఇదొక కాల్వను శుద్ధి చేయాలని రైతులు ఆవేదనతో అడుగుతున్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళలకు గాయాలు



**జగిత్యాల: మే 30 (తెలంగాణ వాణి ప్రతినిధి)**

మల్యాల మండలం కరీంనగర్ – జగిత్యాల ప్రధాన రహదారిపై శనివారం వీఆర్‌కే ఇంజనీరింగ్ కళాశాల వద్ద ఆటో, డీసీఎం వాహనం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న ఆరుగురు మహిళలకు గాయాలు అయ్యాయి. గమనించిన స్థానికులు క్షత గాత్రులను 108 వాహనంలో జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రి తరలించారు. సమాచారం మేరకు మల్యాల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## ధాన్యం దిగుమతుల్లో వేగం పెంచాలి

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి.మే 30 (తెలంగాణ వాణి)**
జిల్లాలో ధాన్యం దిగుమతుల ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. శనివారం కాటారం మండలం రేగులగూడెంలోని రుద్ర జిన్నింగ్ మిల్, మీనాక్షి ఆగ్రో జిన్నింగ్ మిల్‌లలో జరుగుతున్న ధాన్యం దిగుమతి ప్రక్రియను అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... రైతులు ప్రభుత్వానికి అత్యంత ముఖ్యమని, వారి పంటకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం దిగుమతులలో జాప్యం లేకుండా అవసరమైన హమాలీలను అందుబాటులో ఉంచి అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.లారీల కొరత తలెత్తకుండా ఉండేందుకు ఇసుక రవాణాకు ఉపయోగించే లారీలను కూడా ధాన్యం రవాణాకు వినియోగించాలని తెలిపారు. ఈ మేరకు టీఎస్ఎండీసీ ప్రాజెక్టు అధికారి రామకృష్ణకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేశారు. ఇసుక రవాణా లారీల ద్వారా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులు, గోదాములకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో ధాన్యం నిల్వల కోసం రైస్ మిల్లులతో పాటు అదనంగా ఐదు ప్రాంతాల్లో గోదాములు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. అకాల వర్షాల నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యాన్ని వెంటనే కాంటా నిర్వహించి, ఆలస్యం చేయకుండా లారీల ద్వారా మిల్లులకు తరలించాలని ఆదేశించారు. అలాగే ధాన్యం కొనుగోలు ప్రక్రియలో కీలకమైన ట్యాబ్ ఎంట్రీలను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ధాన్యం సేకరణ, రవాణా, నిల్వ ప్రక్రియలను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

## యువతీ యువకులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం.

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి: మే,30 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**



?తెలంగాణ ప్రభుత్వం, గిరిజన సంక్షేమ శాఖ ద్వారా పెద్దపల్లి జిల్లాలోని అర్హులైన నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులకు ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.?ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా యువతకు ఉపాధి మార్గాలను సుగమం చేసేందుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కింద ప్రధానంగా ఐటీఈఎస్, లాజిస్టిక్స్, టెలికాం, వ్యవసాయం గృహోపకరణ, దుస్తుల తయారీ, అందం, సంరక్షణ, టూరిజం, హాస్పిటాలిటీ, ఆటోమేటివ్, ఎలక్ట్రానిక్స్, హెల్త్ కేర్ ,వంటి రంగాలలో నైపుణ్యాలను అందించడం జరుగుతుంది. శిక్షణ అనంతరం అర్హులైన అభ్యర్థులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తామని, పెద్దపల్లి జిల్లాకు చెందిన ఆసక్తి గల నిరుద్యోగ గిరిజన యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలు కోసం కరీంనగర్‌లోని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సంప్రదించవచ్చు అని పూర్తి వివరాల కోసం 9441174822 నంబరు నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు

- ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పదు.
- మారుమూల ప్రాంతాల్లో ఉద్యోగం చేయడం అదృష్టంగా భావించాలి.
- జిల్లా అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి.



**ములుగు ,మే30 (తెలంగాణ వాణి)**
మారుమూల గ్రామాల్లో ప్రభుత్వ ఉద్యోగులుగా విధులు నిర్వహించడం అదృష్టంగా భావించాలని,ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ కాదని ఆరోగ్యరీత్యా విరమణ అని జిల్లా అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి అన్నారు శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మామిడాల ప్రకాష్ పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా వీడ్కోలు సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ సి హెచ్ మహేందర్ జి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి మాట్లాడుతూ 61సంవత్సరాలు పూర్తి చేసుకున్న అనంతరం జిల్లా స్థాయి నుండి అటెండర్ స్థాయి వరకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ పొందాల్సి ఉంటుందని,పదవీ విరమణ పొందిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ కుటుంబ సభ్యులతో ఉల్లాసంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. గతంలో పదవీ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులకు కొంతమేరకే లబ్ది పొందే అవకాశం ఉండేదని నేడు పలు రకాలుగా లబ్ధి పొందే అవకాశం లభించిందని అన్నారు. గ్రామస్థాయి నుండి జిల్లా అధికారి వరకు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న క్రమంలో ప్రజల మన్ననలు పొందడం గొప్ప విషయమని,అవే ప్రభుత్వ ఉద్యోగికి గౌరవం సంతృప్తి ఇస్తుందని అన్నారు. అత్యుత్తమ సేవలతోనే ప్రజల్లో గుర్తింపు వస్తుందని అన్నారు. పదవి విరమణ పొందిన ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి నిజమైన జీవితం ప్రారంభమవుతుందని,ఆరోగ్యం ఐశ్వర్యం జీవితంలో ముఖ్యమైన అని అన్నారు. క్రింది స్థాయి ఉద్యోగం నుండి ఉన్నత స్థాయి ఉద్యోగం పొందడానికి ఉద్యోగం చేసే సేవలే గుర్తింపునిస్తాయని,ప్రతి ప్రభుత్వ ఉద్యోగి కష్టంతో ఇష్టంగా ఉద్యోగ బాధ్యత నిర్వహించాలని అన్నారు. పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులు వారి జీవితాలు ఆరోగ్యకరంగా ఉండాలని ఆకాంక్షించారు.

## శ్రీధర్ బాబు జన్మదినం ఆలయంలో ప్రత్యేక పూజలు,.

**మహాదేవపూర్ మే 30 తెలంగాణ వాణి**



తెలంగాణ రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మరియు శాసన సభ వ్యవహారాల శాఖ మాత్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు 57 వ జన్మదినం సందర్భంగా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆలయ చైర్మన్, ధర్మకర్తలు..ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ శ్రీధర్ బాబు ఆయురారోగ్యాలతో, అష్టాయిశ్వర్యలతో నిండు నూరేళ్ళు సంతోషంగా ఉండాలని భగవంతుణ్ణి కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం ఆలయ కార్యనిర్వహణ కార్యాలయం ముందు భక్తులకు మజ్జిక పంపిణీ చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని మధ్యలో వదిలేసి 4,50,000 లతో పరారైన కాంట్రాక్టర్

**న్యాయం కోరుతూ స్టేషన్ మెట్లు ఎక్కిన ఇందిరమ్మ లబ్ధిదారులు**

**చంద్రుగొండ : మే 30 (తెలంగాణ వాణి)**
చంద్రుగొండ మండల పరిధిలోని బాల్యతండా గ్రామ పంచాయతిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను చేపట్టిన కాంట్రాక్టు మేస్త్రి గురవయ్య మధ్యలోనే పనులు నిలిపివేయడంతో లబ్ధిదారులు ఇస్లావత్ కిషన్ , బార్య రత్లి, నిరుపేద కుటుంబం నలుగురు పిల్లలు . గ్రామ నాయకులే మేస్త్రిని వాళ్ల ఇంటికి తీసుకొచ్చి , నమ్మించి మోస పూర్వకమైన మాటలు చెప్పి, దాదాపు 4,50,000 రూపాయలు లబ్ధిదారుల కిషన్ నుంచి మేస్త్రి గురవయ్యకు గ్రామ నాయకులు ఇప్పించారు. ఇళ్లు మధ్యలో వదిలేసి దాదాపు 4 నెలలు కావస్తుంది. మేస్త్రీని సంప్రదించగా ఫోన్లు ఎత్తకుండా, లంబాడి కులం అంటూ అవహేళనంగా మాటా డుతున్నట్టు, అధికారులందరూ నా గుప్పెట్లో ఉన్నారు అంటూ, ఎవరికి పోయే వసూళ్లు వాళ్లకి ఇచ్చానంటూ మాట్లాడుతున్న దృశ్యం. వర్షాకాలం ప్రారంభమైన దశలో దిక్కులేని స్థితిలో లబ్ధిదారులు. పట్టించుకోని అధికార యంత్రాంగం ,తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఇళ్ల నిర్మాణం త్వరగా పూర్తవుతుందని ఆశించిన కుటుంబాలు ప్రస్తుతం



అసంపూర్తిగా ఉన్న గోడలు, పునాదులతోనే నిలిచిపోయిన నిర్మాణాలను చూసి ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఇళ్ల నిర్మాణం కోసం ఇప్పటికే తమ వంతుగా డబ్బులు ఖర్చు చేసిన లబ్ధిదారులు, పనులు మధ్యలో ఆగిపోవడంతో ఆర్థికంగా నష్టపోతున్నామని వాపోతున్నారు. కాంట్రాక్టర్ పనులను పూర్తి చేయకుండా వదిలివేయడంపై పలుమార్లు సంబంధిత అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. తమ సమస్యను



అధికారులు పట్టించుకోవడం లేదని, బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం స్పందించి కాంట్రాక్టర్‌పై తగిన చర్యలు తీసుకోవడంతో పాటు నిలిచిపోయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వెంటనే పునఃప్రారంభించేలా చర్యలు చేపట్టాలని లబ్ధిదారులు కోరుతున్నారు. అలాగే తమకు జరిగిన ఆర్థిక నష్టానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

## ధాన్యం కొనుగోలులో రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

- ధాన్యం కొనుగోళ్లపై మంత్రులకే స్పష్టత లేక గందరగోళ లెక్కలు చెప్తున్నారు
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు

**కరీంనగర్ మే 30 (తెలంగాణ వాణి)**
ధాన్యం కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎన్ రామచందర్ రావు విమర్శించారు. కరీంనగర్ జిల్లా బిజెపి శ్రేణుల ప్రశిక్షణ తరగతుల ప్రారంభోత్సవానికి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు హాజరైన సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పంట కొనుగోళ్లపై రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరుపై మండిపడ్డారు. ధాన్యం కొనుగోలుతో పాటు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలకు పైసలన్నీ కేంద్రమే ఇస్తున్నప్పటికీ, వడ్లను సరిగా కొనుగోలు చేయలేని దౌర్భాగ్యస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. స్వయంగా తానే వడ్ల కొనుగోలు కేంద్రాల్లో రైతులు పడుతున్న బాధలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చేందుకే "రైతు గోస బీజేపీ భరోసా" పేరుతో యాత్ర నిర్వహించడం జరిగిందన్నారు. అయినా కూడా ఇంకా ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉండడంతో అకాల వర్షానికి రైతులు తీవ్రంగా పంట నష్టపోయారని తెలిపారు. ప్రభుత్వం వద్ద



పంట సేకరణ విషయంలో నిర్దిష్ట గణాంకాలు లేవని , మంత్రులే తల తోక లేని సమాధానాలు చెబుతున్నారని , వారి వద్ద ఉన్న లెక్కలన్నీ గందరగోళంగా ఉన్నాయన్నారు. పంట కొనుగోలు చేయకుండా రైతులను గోస పెట్టడం సరికాదన్నారు. అసలు ధాన్యం కొనుగోలు పైసలన్నీ కేంద్రానివా? రాష్ట్రానివా? సమాధానం చెప్పాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సుతిలీతాడు మొదలు రవాణా ఖర్చులన్నీ కేంద్రమే ఇస్తోందన్నారు. "వడ్ల కొనుగోలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం కేవలం మధ్యవర్తి మాత్రమే చేస్తుందని , మధ్యవర్తిత్వం చేసినందుకు కేంద్రం రాష్ట్రానికి కమీషన్ కూడా ఇస్తోందన్నారు. చేతకాని ప్రభుత్వం తో ధాన్యం కొనుగోళ్ల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని , కొనుగోళ్లలో విఫలమైందని విమర్శించారు. కొనుగోలు కేంద్రాలలో యుద్ద ప్రాతిపదికన మిగిలి ఉన్న ధాన్యంను పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని అన్ని రకాల వడ్లకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కొనుగోలను వదిలేసి ఎరువుల గురించి ముందే మాట్లాడుతూ భవిష్యవాణి చెప్తున్నారని ఆయన ఘాటుగా విమర్శించారు. కొనుగోళ్లలో వైఫల్యం చెందిన రాష్ట్ర ప్రభుత్వం తిరిగి రేపు రాబోయే కాలానికి ఎరువుల విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని బదనం చేయాలని ఆలోచనతో అనవసర వ్యాఖ్యలు చేస్తుందని ఆయన మండిపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితులు యూరియా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం యూరియా కొరత లేకుండా అన్ని ప్రయత్నాలు చేస్తుందని తెలిపారు. రైతులకు యూరియాను సక్రమంగా సరఫరా చేయకుండా కేంద్ర ప్రభుత్వంపై నెట్టాలని చూస్తే ఖబర్దార్ అని ఆయన హెచ్చరించారు. మీడియా సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి , మేయర్ కోలగని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, మాజీ ఎమ్మెల్యేలు గుజ్జుల రామకృష్ణారెడ్డి, బోడిగే శోభ, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, మాడ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎదగాలనే సంకల్పం ఉంటే మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తారు

- జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్ మే : 30 ( తెలంగాణ వాణి ప్రతినిధి )**
మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశం, రాష్ట్రం ప్రగతి సాధిస్తాయని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. శనివారం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో గ్రామీణాభివృద్ధి - సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహించిన కిశోర బాలికల "యువతుల మాక్ పార్లమెంట్" స్నేహ అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జనాభాలో 50 శాతంగా ఉన్న మహిళలు అన్ని రంగాల్లో రాణించినప్పుడే దేశం, రాష్ట్రం ప్రగతి సాధిస్తాయని, తెలంగాణ రైజింగ్ 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలనే సంకల్పంలో మహిళల పాత్ర కీలకమైనదన్నారు. కిశోర బాలికలు మొబైల్ ఫోన్లు, ప్రేమ వ్యవహారాలు వంటి ఆకర్షణలకు, అలాగే బాల్య వివాహాల వంటి సామాజిక రుగ్మతలకు దూరంగా ఉంటూ, తమ జీవితంలో ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకోవాలని పిలుపునిచ్చారు. 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు విద్యార్థుల జీవితంలో చాలా కీలకమైన సమయమని, ఈ దశలో బేసిక్స్ పై పట్టు సాధిస్తే సివిల్ సర్వీసెస్, గ్రూప్స్, నీట్, జేఈఈ వంటి పోటీ



పరీక్షల్లో సులువుగా విజయం సాధించవచ్చని తెలిపారు. కోచింగ్ కోసం భారీగా ఖర్చు చేయనవసరం లేకుండా ఖాన్ అకాడమీ, ఫిజిక్స్ వాలా వంటి ఆన్‌లైన్ వేదికలను ఉచితంగా, తక్కువ ఖర్చుతో సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. జిల్లాలోని కేజీబీవీలలో విద్యా ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని, విద్యార్థులలో ఖగోళ శాస్త్రంపై ఆసక్తిని పెంచేందుకు టెలిస్కోపులను, స్పేస్, ఆస్ట్రోనమీ ల్యాబ్స్ ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. బాలికల్లో మెన్‌స్ట్రువల్ హైజీన్ పై అవగాహన పెంచడం కోసం పాఠశాలల్లో ఉచితంగా శానిటరీ ప్యాడ్స్ అందిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో గర్భిణీ స్త్రీలు ప్రసవాల విషయంలో మూఢ నమ్మకాలను నమ్మి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, సైన్స్‌ను నమ్మి సకాలంలో ఆసుపత్రులలో సురక్షిత ప్రసవాలు చేయిం చుకోవాలని, దీనిపై స్నేహ గ్రూపులు అవగాహన కల్పించాలని కోరారు. స్నేహ గ్రూప్ బాలికలు స్పీకర్, డెప్యూటీ స్పీకర్, అధికార, ప్రతిపక్ష పాత్రల్లో ఎంతో క్రమశిక్షణతో పార్లమెంట్ నిర్వహణ తీరును, సమస్యల ప్రస్తావనను ప్రదర్శించిన తీరును కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా అమ్మకు అక్షర మాల సర్టిఫికెట్ లను కలెక్టర్ అందజేసి, విద్యాబోధన మెరుగుకు కృషి చేసినందుకు ఆదిలాబాదు గ్రామీణ మండలం మత్తడిగూడాకు చెందిన అంగన్వాడీ టీచర్ మయూరిని, పలువురు మహిళలను శాలువాతో సన్మానించి, అమ్మ మాట-అంగన్వాడీ బాట సెల్ఫీ పాయింట్ వద్ద అవనీతులతో కలిసి ఫోటోలు దిగారు ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎస్.రాజేశ్వర్, ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జెడ్పీ సీఈఓ రవి, డీడబ్ల్యూఓ మిల్కా, డీఆర్డీఓ రవీందర్ రాథోడ్, డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మి, సెర్ప్ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, స్నేహ గ్రూప్ ప్రతినిధులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా బాల్య వివాహాల రహిత జిల్లాగా ప్రకటన.

- మహిళలపై అఘాయిత్యాల నిర్మూలనకు గా కృషి చేయాలని ప్రతిజ్ఞ
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**పెద్దపల్లి: మే,30 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక మహిళా వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశశీలో స్నేహ కిశోర బాలికల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మాక్ పార్లమెంట్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ మాక్ పార్లమెంట్‌లో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. ప్రజలతో చర్చించి, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని విధానాలను రూపొందించడమే ప్రజాస్వామ్య వ్యవస్థ గొప్పతనమని అన్నారు. ప్రజల అభిప్రాయాలు, సూచనలు లేకుండా బలవంతంగా తీసుకువచ్చే మార్పులు ఎక్కువ కాలం నిలవవని పేర్కొన్నారు. మాక్ పార్లమెంట్‌లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా



వ్యక్తీకరించాలని సూచించారు.పెద్దపల్లి జిల్లాలోని అన్ని మహిళా సంఘాలలో చదువు రాని మహిళలను ఉల్లాస్ కార్యక్రమం కింద నమోదు చేసి, 5 వేల మంది వాలంటీర్ల సహకారంతో అక్షరాస్యత బోధించడం జరిగిందన్నారు. మార్చి నెలలో నిర్వహించిన పరీక్షలకు 34,620 మంది మహిళలు హాజరై 100 శాతం ఉత్తీర్ణత సాధించడం జిల్లాకు గర్వకారణమని తెలిపారు. రాబోయే జూలై నెలలో మిగిలిన 35 వేల మంది మహిళలకు కూడా పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ విజయానికి కృషి చేసిన అధికారులు, వాలంటీర్లు, మహిళా సంఘాల సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం పెద్దపల్లి జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్, 14 మండలాల పరిధిలోని 263 గ్రామ పంచాయతీలలో ఎక్కడా బాల్య వివాహాలు జరగడం లేదని ధృవీకరిస్తూ పెద్దపల్లి జిల్లాను బాల్య వివాహాల రహిత జిల్లాగా ప్రకటించారు.మహిళలపై జరిగే అఘాయిత్యాలు, వేధింపులు, వివక్షను అరికట్టేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళల భద్రత, గౌరవ పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తామని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్, సంబంధిత అధికారులు, స్నేహ కిశోర బాలికల సంఘం సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## తెలగవరం గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ

**తల్లాడ, మే 30 (తెలంగాణ వాణి)**
మండల పరిధిలో తెలగవరం గ్రామంలో గ్రామ సర్పంచ్ భూక్య కాళోజి, ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం శనివారం తల్లాడ మండల ఎంపీడీవో శ్రీధర్ రాజు చేతుల మీదుగా ఈజీఎస్ కూలీలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం చేశారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ కాళోజీ మాట్లాడుతూ ఈ వేసవికాలం దృష్ట్యా,ఎండలు అధికమవడంతో కూలీల దాహార్తి తీర్చేందుకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అలాగే ఉపాధి హామీ కూలీలతో మాట్లాడి మంచినీటి సౌకర్యం టెంట్లు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని జాగ్రత్తలు సూచించారు. అలాగే తెలగవరం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళను ఎంపీడీవో శ్రీధర్ రాజు తో కలిసి సర్పంచ్ ఉప సర్పంచ్ తల్లాడ మండల హౌసింగ్ ఏఈ ఆషా తెలగవరం గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ ఇళ్లను సందర్శించి కొద్దికొద్దిగా పనులు ఉన్న త్వరగా పూర్తిచేయాలని తమ సూచనలు చేసినారు ఈ కార్యక్రమంలో ఈజీఎస్ సిబ్బంది.తెలగవరం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు.తల్లాడ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వారాల అజయ్, ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది వెంకట రామారావు, కృష్ణ,రాంబాబు,



తదితరులు పాల్గొనడం జరిగింది.

## పదవీ విరమణ పొందిన అంగన్వాడీ టీచర్ పెండ్యాల విమల.

### అంగన్వాడీ టీచర్‌గా 43 సంవత్సరాల పాటు సేవలు



**పెద్దపల్లి, మే 30 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి):**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలంలోని ముర్మూర్ మోడల్ అంగన్వాడీ కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్ పెండ్యాల విమల ఘన సన్మానాలు, సత్కారాల మధ్య పదవీ విరమణ పొందారు.ఈ సందర్భంగా పెండ్యాల విమల మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగం రాకముందు నుంచే స్వచ్ఛందంగా, ఉచితంగా ఎందరో చిన్నారులకు విద్యాబుద్ధులు నేర్పానని తెలిపారు. తన వద్ద విద్యను అభ్యసించిన పలువురు ప్రస్తుతం పోలీసు, రెవెన్యూ తదితర ప్రభుత్వ శాఖల్లో ఉన్నత అధికారులుగా సేవలందిస్తున్నారని పేర్కొన్నారు.అంగన్వాడీ టీచర్‌గా సుమారు 43 సంవత్సరాల పాటు సేవలందిస్తూ, అంగన్వాడీ కేంద్రాన్ని కేవలం ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ కేంద్రంగా కాకుండా "అమ్మబడి"గా తీర్చిదిద్దేందుకు కృషి చేశానని చెప్పారు. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతో పాటు సొంతంగా కూడా ఖర్చు చేసి అనేక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా కేంద్రానికి ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చానని తెలిపారు.పదవీ విరమణ ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి సహజమని, అయితే తనపై ప్రేమాభిమానాలతో వచ్చి సన్మానించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో అంతర్గాం మండల ప్రజాపరిషత్ అధికారి గాంభీరావుపేట తిరుపతి, గ్రామ సర్పంచ్ మగ్గిడి స్వరూప--శ్రీనివాస్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కౌశిక్ హరి--లత దంపతులు, పెద్దపల్లి పీడీ వేణుగోపాలరావు, సీడీపీవో అలేఖ్య పటేల్, సీడీపీవో స్వరూపరాణి, కార్యదర్శి ఎస్. కమల, అంగన్వాడీ టీచర్లు, సిబ్బంది, పెండ్యాల విమల--సత్యనారాయణ శర్మ కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గిన్నిస్ వరల్డ్ రికార్డు అందుకున్న ఇమ్మానుయేల్ పీటర్



**హనుమకొండ, మే 30 (తెలంగాణవాణి ప్రతినిధి):**
హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ఆధ్వర్యంలో 2026 ఫిబ్రవరి 2వ తేదీన నగరంలో 777 మంది చిన్నారులతో నిర్వహించిన సామూహిక కీ బోర్డు వాయించే కార్యక్రమంలో పాల్గొన్న ఇమ్మానుయేల్ పీటర్ గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించారు. గచ్చిబౌలి స్టేడియంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో స్కూల్ నిర్వాహకుడు పాస్టర్ అగస్టీన్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకున్నారు.

## అంగన్వాడి చిన్నారి భవిష్యత్తుకు బంగారు బాట

**-జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్**




**మంచిర్యాల,మే 30 (తెలంగాణ వాణి):**
అంగన్వాడి వైపుగా చిన్నారులు వేసే ప్రతి అడుగు బంగారు భవిష్యత్తుకు బాట అని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ అన్నారు. శనివారం మంచిర్యాల పట్టణంలోని రామ్ నగర్ సెక్టార్ లో నిర్వహించిన అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమానికి సి డి పి ఓ విష్ణు ప్రియ, సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. చిన్నారుల సంక్షేమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించడంతో పాటు సమయానుసారంగా పిల్లల ఎత్తు, బరువు లను నమోదు చేసి వారి శారీరక, మానసిక ఎదుగుదలను పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. పోషణ్ అభియాన్ లో భాగంగా చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్యం, పోషణ, విద్యతో పిల్లల భవిష్యత్తు ప్రగతి బాటలో నడిపేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, పిల్లల తల్లితండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ లో సుదర్శన్ సేవలు అభినందనీయం

**మందమర్రి మే 30 (తెలంగాణ వాణి విలేకరి)**
మందమర్రి లయన్స్ క్లబ్ లొలయన్స్ డిస్ట్రిక్ట్ చైర్మన్ సోతుకు సుదర్శన్ సేవలు అభినంద నీయమని ఆయన చేసిన సేవలు సమాజానికి స్ఫూర్తి దాయాకమని ఇండియా లయన్స్ కౌన్సిల్ చైర్మన్ ఘట్టమనేని బాబురావు పేర్కొన్నారు. శనివారం కరీంనగర్ లో కుటుంబ సమేత పీ ఎస్ టి ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించా రు. ఈ సందర్భంగా



పాల్గొ న్న మందమర్రి లయన్స్ క్లబ్ వ్యవస్థాపకులు చాటర్ ప్రెసిడెంట్ పాస్ట్ ప్రెసిడెంట్ ప్రస్తుత డిస్ట్రిక్ట్ చైర్మన్ సోతుకు సుదర్శన్ రావు ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఘట్టమ నేని బాబురావు మాట్లా డుతూ లయన్స్ క్లబ్ లో నూతన సభ్యులు చేర్పిస్తు మందమర్రి క్లబ్ ను మరిం త ముందుకు తీసుకు వెళ్ళారని కొనియాడారు. గత 15 సంవత్సరాలుగా మందమర్రి లయన్స్ క్లబ్ లో వందలాది సేవా కార్య క్రమాలు చేసిన సుదర్శన్ మరింత ఎత్తుకు ఎదగా లని అకాంక్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మందమర్రి లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ పూసాల వెంకటరత్నం, సోతుకు రత్నజానకి, పూసాల సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలు తెరిచే నాటికి నిర్మాణాలు పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్

**అచ్చంపేట , మే 30 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
పాఠశాలల పునఃప్రారంభం నాటికి తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవనాల నిర్మాణ పనులను పూర్తి చేసి విద్యార్థుల వినియోగానికి సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు. శనివారం అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని వంగూరు మండలంలోని పోల్కంపల్లి, వంగూరు గ్రామాల్లో నిర్మాణంలో ఉన్న తెలంగాణ పబ్లిక్ స్కూల్ భవనాలను ఆయన పరిశీలించారు. తరగతి గదులు, లైబ్రరీ, ఆటస్థలాలు, తాగునీటి సదుపాయాలు, పారిశుద్ధ్య వసతులు తదితర మౌలిక సదుపాయాల ఏర్పాటును తనిఖీ చేశారు. నిర్మాణ పనుల పురోగతిపై ఇంజినీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్న కలెక్టర్, పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. నిర్మాణ సామగ్రి నాణ్యత, భవనాల భద్రతా ప్రమాణాలు, విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా తరగతి గదుల రూపకల్పనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అత్యధిక



ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రైవేటు విద్యాసంస్థలకు దీటుగా సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్‌ను అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఆధునిక విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చిస్తోందన్నారు. పాఠశాలలు ప్రారంభమయ్యే సమయానికి నిర్మాణాలు పూర్తికాకపోతే విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. మిగిలిన పనులను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల ప్రారంభం నాటికి అన్ని తరగతి గదులు, లైబ్రరీ, ఆటస్థలాలు, తాగునీటి, పారిశుద్ధ్య వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిర్మాణ పనుల అమలులో నిర్లక్ష్యానికి తావులేకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని, అవసరమైన చోట వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు సురక్షితమైన, పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన విద్యా వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం నిర్మాణ పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించి మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎ. రమేష్ కుమార్, కల్వకుర్తి ఆర్డీవో జనార్ధన్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ఇంజినీర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# క్యాతనపల్లి మున్సిపల్ అభివృద్ధే ధ్యేయం

- కౌన్సిల్ సమావేశాల్లో పలు తీర్మానాలు ఆమోదం
- క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ గొడిసెల సంధ్యారాణి

**రామకృష్ణాపూర్,మే 30 (తెలంగాణ వాణి):**
క్యాతనపల్లి మున్సిపాలిటీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా మున్సిపల్ కౌన్సిల్ పనిచేస్తుందని ఈ మేరకు కౌన్సిల్ సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదించడం జరిగిందని జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపాలిటీ చైర్ పర్సన్ గొడిసెల సంధ్యారాణి రాజా రమేష్ తెలిపారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్ పర్సన్ సంధ్యారాణి అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నాలుగు అంశాలతో కూడిన ఎజెండాను మున్సిపల్ రెవెన్యూ అధికారి కే సతీష్ కౌన్సిల్ సభ్యులకు వివరించగా, నాలుగు అంశాలను కౌన్సిల్ సభ్యులందరు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ సంధ్యారాణి మాట్లాడుతూ, పట్టణంలో




కోతుల బెడద నివారించేందుకు 5 లక్షల రూపాయల అంచనా వ్యయంతో పట్టణంలో కోతులను పట్టేందుకు తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా 60వేల రూపాయలతో మున్సిపాలిటీ పరిధిలో నీటి సరఫరా, విద్యుత్ దీపాల కొరకు అత్యవసర సమయంలో మరమ్మత్తులు, సామాగ్రి కొనుగొలు కొరకు పనులకు కౌన్సిల్ ఆమోదం తెలిపిందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు పక్కన పిచ్చి మొక్కలు, తొలగించుటకు, ఇతర పారిశుద్ధ్య పనులు నిర్వహించేందుకు 2 లక్షల రూపాయల వ్యయంతో రెండు జెసిబిలను అద్దె పద్దతిన తీసుకొనుటకు తీర్మానం చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా పారిశుద్ధ్య పనుల నిర్వహణకు 4 లక్షల రూపాయల వ్యయంతో రెండు నెలల కొరకు రెండు ట్రాక్టర్లు, ఆరుగురు లేబర్లు, ఇద్దరు డ్రైవర్లను అద్దె పద్దతిన తీసుకొనుటకు కౌన్సిల్ ఆమోదించిందని తెలిపారు. అనంతరం మున్సిపల్ నిధులతో కొనుగోలు చేసిన నాలుగు స్వచ్ఛ ఆటోలను కౌన్సిల్ సభ్యులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ మిట్టపల్లి సరిత, మున్సిపాలిటీ కమిషనర్ మారుతి ప్రసాద్, కౌన్సిల్ సభ్యులు, డిఈ ఎం సుమతి, ఎంఏఈ ఆశ్రిత్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పౌరహక్కులపై అవగాహన పెంపొందించాలి

### ముంజంపల్లిలో సివిల్ రైట్స్ డే నిర్వహణ

**ఎండపల్లి మే30 (తెలంగాణ వాణి)**
ప్రతి పౌరుడు రాజ్యాంగం కల్పించిన హక్కులు, విధులపై అవగాహన కలిగి ఉండాలని అధికారులు పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని ముంజంపల్లి గ్రామంలో శనివారం సివిల్ రైట్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం వంటి విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని సూచించారు. సమాజంలో ప్రతి వ్యక్తికి సమాన అవకాశాలు, హక్కులు అందేలా కృషి చేయడం అందరి బాధ్యత అని తెలిపారు. పౌర హక్కుల పరిరక్షణతో పాటు వివక్ష రహిత సమాజ నిర్మాణానికి ప్రజల భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు. హక్కులతో పాటు విధులను కూడా సమర్థంగా నిర్వర్తించినప్పుడే ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లింగారెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్



అన్వేష్, మండల ఎక్స్‌టెన్షన్ అధికారి సందీప్, ఎస్సీ హాస్టల్ అధికారి, పంచాయతీ కార్యదర్శి, ఆశా వర్కర్లు, ఏపీఎం అనిల్, వెటర్నరీ అధికారులు, పాలకుర్తి పోలీసు సిబ్బంది, గ్రామ పెద్దలు, యువత, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.సివిల్ రైట్స్ డే సందర్భంగా నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమానికి గ్రామస్థుల నుంచి మంచి స్పందన లభించింది.

## ఘనంగా మంత్రి శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు

**ధర్మారం:మే 30(తెలంగాణ వాణి )**
తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ధర్మారం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పాలకుర్తి రాజేశం గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎల్లమ్మ దేవాలయం వద్ద 200 మంది ఉపాధిహామీ కూలీల సమక్షంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు సేవలను ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాడే సూర్యనారాయణ, ఏఎంసి డైరెక్టర్ కాంపెల్లి రాజేశం, కరాటే వేణు మాధవ్, ఉప సర్పంచ్ ఎలిగేటి మల్లేశం, యూత్ కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు సోగాల తిరుపతి, వార్డు సభ్యులు దేవి కిషోర్, మాజీ



ఉప సర్పంచ్ వోడ్నాల శంకరయ్య, రేవంత్ రెడ్డి అభిమాని ఓరెం చిరంజీవి, కంసాని ఎల్లయ్య, తోడేటి చంద్రమౌళి, పెరుమాండ్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రచ్చపల్లి ప్రాథమిక పాఠశాలకు ప్రీ ప్రైమరీ సెక్షన్ మంజూరు

**ధర్మారం :మే 30(తెలంగాణ వాణి )**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2026-27 విద్యా సంవత్సరం నుండి 2769 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు ప్రారంభించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలో 3 పాఠశాలలను ఎంపిక చేయగా, ఎంపీపీఎస్ రచ్చపల్లి పాఠశాల అందులో ఒకటి కావడం సంతోషకరం అని రచ్చపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యా యులు సముద్రాల వంశీ మోహనాచార్యులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేసస్తూ ఈ అవకాశం కల్పించిన జిల్లా విద్యాధికారిణి శారద, అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ పిఎం షేక్ లకు ధన్యవాదాలు తెలిపారు. ప్రీ ప్రైమరీ సెక్షన్‌కు ఒక ఇన్‌స్ట్రక్టర్ (టీచర్), ఒక ఆయాను రాష్ట్ర



ప్రభుత్వం నియమిస్తుందని, పిల్లలకు ఆహ్లాదకరమైన ఆటలు, ఉల్లాసవంతమైన వాతావరణంలో ప్లే వే మెథడ్ ద్వారా బోధన, కంప్యూటర్ విద్య కూడా అందుబాటులో ఉంటుందన్నారు. పాఠ్య పుస్తకాలు, వర్క్ బుక్, నోట్ బుక్, యూని ఫామ్, మిడ్ డే మీల్‌తో పాటు ఈ సంవత్సరం నుండి స్పెషల్ కిట్ మరియు ఉదయం అల్పాహారం కూడా అందిస్తారని తెలిపారు. రచ్చపల్లి పరిసర గ్రామాల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ప్రభుత్వం అన్ని సదుపాయాలతో నాణ్యమైన ప్రీ ప్రైమరీ విద్యను ఉచితంగా అందిస్తోందనీ, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు వంశీ మోహనాచార్యులు తెలిపారు.

## ప్రజా పాలనలో బాగంగా అమ్మ మాట అంగన్వాడీ బాట

**ధర్మారం : మే 30(తెలంగాణ వాణి )**
ధర్మారం అంగన్వాడీ కేంద్రం లో ఫ్రీ స్కూల్ పిల్లల నమోదు కార్యక్రమం అంగన్వాడీ పిల్లలకు యూనిఫామ్ పంపిణి కార్యక్రమం జరిగింది. ఐదు సంవత్సరాలు నిండిన పిల్లలకు విద్యారంభ సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా ధర్మారం సర్పంచ్ దాగెటి రాజేశ్వరి ధర్మారం రెండవ వార్డ్ సభ్యులు దేవి కిషోర్ ఏసిడిపిఓ సంపదకుమారి, ఐ సి డి స్ సూపర్ వైజర్ కె బ్లాండిన, అంగన్వాడి టీచర్స్ దేవి కళావతి, చింతపండు భాగ్యలక్ష్మి, మన్నే కళావతి, కరేటి రమాదేవి, అంగన్వాడీ కేంద్రం లబ్ది దారులు, అంగన్వాడీ విద్యా ర్థులు తల్లిద్రండ్రులు తదితరులు పాల్గొన్నారు. నూతనంగా నిర్మింప బడుతున్న మూడవ అంగన్వాడీ సెంటర్ ను సంద ర్శించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు చేర్పించాలని అంగన్వాడీ కేంద్రం లోనే ఆటపాటలతో కుడినా విద్యా సరైనా పోషకహారం ఉంటుందని సర్పంచ్ దాగెటి రాజేశ్వరి అన్నారు.



## మాల సంఘం ఆధ్వర్యంలో పవన్ కుమార్ కు ఘన సన్మానం

**మందమర్రి మే 30 (తెలంగాణ వాణి విలేకరి)**
శ్రమశక్తి అవార్డు గ్రహీత కాంగ్రెస్ పట్టణ ఉపా ధ్య క్షులు పట్టణ మాల సంఘం అధ్యక్షులు దాసరి రాములు ఆధ్వర్యం లో శనివారం ఆయన నివా సంలొ సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సంద ర్భంగా సంఘం జిల్లా అధ్యక్షులు గజ్జెల్లి లక్ష్మన్ ముఖ్య అతిధిగా పాల్గొ నగా శాలువాతో పవన్ కుమార్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గజ్జెల్లి లక్ష్మన్ మాట్లాడుతూ సింగరేణి లొ అత్యంత ప్రతిష్టాత్మక మైన శ్రమ శక్తి అవార్డు ను పవన్ కుమార్ పొందడం సంతోషకర విషయమని ఈ సందర్భంగా పవన్ కుమార్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లొ కోడెం శ్రీనివాస్, పాత వీర స్వామి, దార బిక్షప తి, నాగుల దుర్గయ్య, బండ రవి,కోడిపెల్లి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## అంకిత భావంతో సేవలు అందించిన రాజాబాబు

### ఘనంగా సన్మానించిన ఇరిగేషన్ డిఇ రామస్వామి



**పటాన్ చెరు, మే 30, (తెలంగాణ వాణి రిపోర్టర్)**
: పదవి విరమణ పొందిన ఇరిగేషన్ శాఖ ఉద్యోగి రాజబాబు అంకిత భావంతో సేవలు అందించారని ఇరిగేషన్ శాఖ డిఇ రామస్వామి అన్నారు. సాగునీటి వనరుల పరిరక్షణలో రాజబాబు చూపించిన చొరవ ఇతర ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తుందని సందర్భంగా డిఇ రామస్వామి స్పష్టం చేశారు. శనివారం పటాన్ చెరు మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో జరిగిన రాజబాబు పదవి విరమణ కార్యక్రమానికి ఉద్యోగులందరూ హాజరై రాజబాబును ఘనంగా సన్మానించారు. కుటుంబ సభ్యులతో కలిసి కార్యక్రమానికి హాజరైన రాజబాబును అధికారులు పూలమాల శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా డిఇ రామస్వామి మాట్లాడుతూ.. పదవి విరమణ పొందిన రాజబాబు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో మిగిలిన జీవితం గడపాలని కోరారు. పటాన్ చెరు మండల పరిధిలో అత్యధిక కాలం పని చేసిన ఆయన ప్రతి ఒక్కరి ప్రశంసలు అందుకోవడం ఈ సందర్భంగా మనమందరం గుర్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ విశ్వం, సిబ్బంది మధుసూదన్ రెడ్డి, రాజేష్, అశోక్, పాల్గొన్నారు.

## పదవి విరమణ ఉద్యోగులకు ఘన సన్మానం



**మందమర్రి మే 30 (తెలంగాణ వాణి విలేకరి)**
సింగరేణి సంస్థ మందమ ర్రి ఏరియాలో సుదీర్ఘకాలం సేవలందించి పదవీ విరమణ పొందు తున్న సందర్భంగా పలువురు ఉద్యోగులకు శనివారం స్థానిక ఇల్లందు క్లబ్ లొ సన్మాన కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎస్.ఎస్.ఓ (సర్వే) ఎ. ప్రసాద్ రావు, అసిస్టెంట్ సూపరింటెం డెంట్ (స్పెషల్ గ్రేడ్) ఎం.ఎస్. అనంత లక్ష్మి లను ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మందమర్రి ఏరియా జన రల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. సంస్థకు వారు చేసిన అమూల్య మైన సేవలను కొనియా డారు. వారి శేష జీవితం ఆరోగ్యంగా, సంతోషంగా సాగాలని జీఎం ఆకాంక్షిం చారు. ఈ వేడుకలో ఎస్ ఓ టు జి ఎం జి.ఎల్. ప్రసాద్, డిప్యూటీ జనరల్ మేనేజర్ (పర్సనల్) సి ఎచ్.అశోక్, జీఎం కార్యాలయ సిబ్బంది ఉద్యోగుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే జాజుల సురేందర్ ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం.




**ఎల్లారెడ్డి మే 30 తెలంగాణ వాణి ప్రతినిధి**
ఎల్లారెడ్డి నియోజకవర్గ ఇంచార్జి ఢ మాజీ శాసనసభ్యులు జాజాల సురేందర్ ఆధ్వర్యంలో శనివారం ఎల్లారెడ్డి లో జరిగిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సన్నాహక సమావేశానికి హాజరైన ముఖ్య అతిథులు మాజీ మంత్రివర్యులు ఢ బాల్కొండ శాసనసభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి, జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, కామారెడ్డి జిల్లా పార్టీ సభ్యత్వ నమోదు ఇంచార్జి ఢ ఎమ్మెల్సీ వి.జి గౌడ్, మాజీ ఎమ్మెల్యే జనార్ధన్ గౌడ్, మాజీ జడ్పీ చైర్మన్ దఫేధార్ రాజు, సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతాప్ రెడ్డి మరియు నియోజకవర్గ సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ అన్ని మండలాలలోని ప్రతీ గ్రామం నుండి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు శ్రేయోభిలాషులందరు భారీ సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.

## జిల్లాలో ఫిష్ మార్కెట్, ఫిషరీ యూనిట్లు ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి

**మందమర్రి మే 30 (తెలంగాణ వాణి విలేకరి)**



మంచిర్యాల జిల్లాలో అధిక సంఖ్యలో ఉన్న ముదిరాజు ల జీవనోపాధి కొరకు జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంతో పాటు, మందమర్రిలో ఫిష్ మార్కెట్ తో పాటు ఫిషరీ యూనిట్లు ఏర్పాటు చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా యువజన అధ్య క్షుడు గరిగే సుమన్ ఆధ్వ ర్యం లొ హైదరాబాద్ లో రాష్ట్ర పశు సంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్య శాఖ లు,క్రీడలు, యువజన సేవలు శాఖ మంత్రి వాకి టి శ్రీహరిని మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ, జిల్లాలో నివసిస్తున్న ముదిరాజ్ లు తమ జీవనోపాధి కొరకు కులవృత్తి అయిన చేపల పట్టి, వాటిపై ఆధారపడి కుటుంబాలను పోషించు కుంటున్నారని, అన్నారు. జిల్లాలో సరైన మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో దీనిపైన జీవిస్తున్న ముది రాజ్ కుటుంబాలు చాలా ఇబ్బందులు ఎదుర్కొం టూ ఆర్థికంగా నష్టపోతు న్నారని అన్నారు. ముది రాజ్ ల ఆర్థిక స్వాలంబన, అభివృద్ధి కొరకు మంచి ర్యాల, మందమర్రి ప్రాంతా లలో ఫిష్ మార్కెట్లు ఏర్పాటు చేయడంతో పాటు ఫిషరీ యూనిట్లు దానికి కావలసిన స్థలం, నిధులు,ఇతర సౌకర్యా లు కల్పించాలని కోరారు.

## సత్తయ్య మృతికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



**నకిరేకల్ : మే 30 (తెలంగాణ వాణి)**
నకిరేకల్ మండలం నెల్లిబండ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి సత్తయ్య అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. నకిరేకల్ ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ వేముల వీరేశం హాజరయ్యారు. సత్తయ్య మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి , కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ , స్థానిక సర్పంచ్ ఆడెపు రాఘవులు, తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల అవస్థలు చూసి అధికారులను ఆదేశించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**సంస్థాన్ నారాయణపుర్, మే 30 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**



మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ధాన్యము కొనుగోలు కేంద్రాల వద్ద అవస్థలు పడుతున్న రైతులకు అండగా ఉంటూ వెంటనే ధాన్యాన్ని పరిసరాల ప్రాంతాలలో గోదాముల వద్ద డంపింగ్ చేయాలని ఆదేశించడం జరిగింది. ధాన్యం ఎగుమతులు, దిగుమతులు ఖర్చులు గాను తన సొంతగా రూ.10.30 లక్షలు ఇవ్వనైనది. దీనికి వెంటనే స్పందించి యాదాద్రి భువనగిరి జాయింట్ కలెక్టర్ మరియు ఆర్డిఓ, తహసీల్దార్, ఆర్ఐ సంబంధిత అధికారులు శనివారం సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సమీపంలో ఉన్న బయో డీజిల్ కంపెనీ గోదాం మరియు ప్రక్కన ఉన్న కంపెనీ రెండు గోదాములను పరిశీలించి చిన్న చిన్న మైనర్ రిపేర్లను చేయించాలని ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, భద్రత సక్రమంగా ఉండే విధంగా సూచనలు చేశారు. బయో డీజిల్ కంపెనీ జిఎం శ్రీనివాసరావు, కంపెనీ సిబ్బంది మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మందు గుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, రాచకొండ రమేష్,కురిమిద్ద గోపాలు, బద్దుల యాదగిరి, చింతల సత్యనారాయణ, మెట్టు గిరి, బోయిన శ్రీను, దశరథ పాల్గొన్నారు.

# వేములవాడ మున్సిపల్ కౌన్సిల్ కీలక నిర్ణయాలు

- 52 అజెండా అంశాలకు గ్రీన్ సిగ్నల్
- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన సాధారణ సమావేశం

**వేములవాడ,మే 30 (తెలంగాణ వాణి ప్రతినిధి) :**
వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన కౌన్సిల్ సాధారణ సమావేశం సుదీర్ఘంగా సాగింది. పట్టణ పరిధిలోని పలు ప్రధాన ప్రజా సమస్యలు, మౌలిక వసతులు, అభివృద్ధి పనులకు సంబంధించిన 52 ప్రాధాన్యత అంశాలను అజెండాలో పొందుపరిచి ప్రజాప్రతినిధులు, అధికారుల మధ్య సుదీర్ఘ చర్చలు జరిపి వాటిని ఆమోదించారు. ఈ సమావేశంలో ముఖ్యంగా పర్యావరణ పరిరక్షణ, కార్మికుల సంక్షేమానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వేములవాడ పట్టణంలోని ఫంక్షన్ హాళ్లలో వివిధ శుభకార్యాలు జరిగినప్పుడు ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసుల వినియోగాన్ని పూర్తిగా నిషేధిస్తున్నట్లు సభ ఏకగ్రీవంగా తీర్మానించింది. మున్సిపల్ కార్యాలయంలో పనిచేసే 203 మంది పారిశుధ్య కార్మికులకు రూ.5 లక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు చైర్మన్ వివరించారు. అంతేకాకుండా పట్టణ ప్రధాన రహదారిపై ఉన్న కోనో కార్పస్ చెట్లను తొలగించి, వాటి స్థానంలో పర్యావరణానికి మేలు చేసే పూలు, నీడనిచ్చే వృక్షాలను నాటనున్నట్లు తెలిపారు. గత పాలకవర్గం మున్సిపాలిటీకి జెసిబీ కొనుగోలు చేసేందుకు ఇచ్చిన ఆమోదాన్ని రద్దు చేసి, ప్రస్తుత




అవసరాల దృష్ట్యా పట్టణంలో చెత్త సేకరణను మరింత వేగవంతం చేసేందుకు నాలుగు ట్రాలీ ఆటోలను కొనుగోలు చేయాలని ప్రస్తుత పాలకవర్గం నిర్ణయించిందన్నారు. రాబోయే వర్షాకాలం నేపథ్యంలో పట్టణంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై సభలో ప్రధానంగా చర్చించారు. వర్షాకాలం ముంచుకొస్తున్న నేపథ్యంలో పట్టణ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ఆదేశించారు. మురుగు కాలువల్లో నీరు నిల్వ ఉండి దోమలు వ్యాప్తి చెందకుండా, పట్టణ వ్యాప్తంగా పారిశుధ్య నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలన్నారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడటంతో పాటు, కలుషిత నీరు రాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. అంతర్గత రహదారుల మరమ్మతులు, డ్రైనేజీల పూడికతీత పనులను ముమ్మరం చేయాలని, ఎక్కడా వీధి దీపాల సమస్య లేకుండా విద్యుత్ అధికారులు నిరంతరం వార్డులను పర్యవేక్షించాలని సూచించారు. మున్సిపల్ పట్టణంతో పాటు విలీన గ్రామాల్లో గుంతల మయమైన రోడ్లపై మట్టిని పోసి గుంతలను పూడ్చి వేస్తున్నట్లు వివరించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో వ్యవహరించి వార్డుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమివ్వాలని పిలుపునిచ్చారు. పట్టణంలో పారిశుధ్యం లోపించకుండా చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా పట్టణంలో 500 సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహాయ సహకారాలతో పట్టణ ప్రగతిని ఉరుకులు పరుగులు పెట్టించి, వేములవాడను ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని చైర్మన్ పుల్కం రాజు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పలు వార్డుల కౌన్సిలర్లు తమ పరిధిలోని ప్రజా సమస్యలను సభ దృష్టికి తీసుకురాగా, ప్రాధాన్యత క్రమంలో వాటన్నింటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సాధారణ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ జి.లోకేష్, వార్డుల కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు,మున్సిపాలిటీకి చెందిన వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాల నివారణలో నిఘా నేత్రాలు కీలకం...

- ఆధునిక సాంకేతికతతోనే సురక్షిత సమాజం
- ఎస్పీ మహేష్ బి.గితే

**రాజన్న సిరిసిల్ల,మే 30 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి) :**
నేరాల నియంత్రణ, నిందితుల గుర్తింపు మరియు శాంతిభద్రతల పరిరక్షణలో సీసీ కెమెరాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తున్నాయని ఎస్పీ మహేష్ బి.గితే అన్నారు. శనివారం ముస్తాబాద్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన 101 సీసీ కెమెరాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎస్పీ మహేష్ బి. గితే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి.గితే మాట్లాడుతూ ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానంగా పనిచేస్తుందని అన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగించుకుంటూ నేరాలను అరికట్టడంతో పాటు, నేరస్థులను త్వరితగతిన గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడంలో పోలీసు శాఖ ముందంజలో ఉందని అన్నారు. డిజిటల్ నిఘా వ్యవస్థలు మరియు ఆధునిక దర్యాప్తు పద్ధతుల ద్వారా నేరాల అదుపు



మరింత సులభతరం అయ్యిందని తెలిపారు.?ప్రజలు, వ్యాపారవేత్తలు మరియు ప్రజాప్రతినిధులు స్వచ్ఛందంగా సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావాలని,తద్వారా పట్టణాలు మరియు గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తుల కదలికలను నిరంతరం పర్యవేక్షించడం, అసాంఘిక శక్తులను గుర్తించడం సులభం అవుతుందని అన్నారు. ప్రజల భాగస్వామ్యం ఉన్నప్పుడే సమాజంలో శాంతిభద్రతలు మరింత బలోపేతం అవుతాయని అన్నారు.?ఈ సందర్భంగా ముస్తాబాద్ మండలంలోని గ్రామాల్లో స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 101 సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన దాతలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ నాగేశ్వరరావు, ఎస్ఐ గణేష్‌తో పాటు ప్రజాప్రతినిధులు, సన్‌రైజ్ సీసీ కెమెరాస్ కంపెనీ ప్రతినిధులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో సుఖంగా జీవించాలి

- ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు రజాక్
- జనరల్ అసిస్టెంట్ పొగాకు మల్లికార్జున్‌కు ఘన వీడ్కోలు

**కొత్తగూడెం సింగరేణి, మే 30 (తెలంగాణ వాణి)**
సింగరేణి సంస్థ కొత్తగూడెం ఏరియా వర్క్‌షాప్‌లో జనరల్ అసిస్టెంట్‌గా 33 ఏళ్ల పాటు సుదీర్ఘ సేవలు అందించి మే 31న పదవీ విరమణ పొందుతున్న పొగాకు మల్లికార్జున్‌ను ఉద్యోగులు, అధికారులు, యూనియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. శనివారం వర్క్‌షాప్ హెచ్‌ఓడీ జే. క్రిస్టఫర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ భార్య, ఇద్దరు పిల్లలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్, వర్క్‌షాప్ ఇంజనీర్లు టి. అనిల్, ఏ. ఉపేందర్ బాబు, ఐఎన్‌టీయూసీ ఫిట్ కార్యదర్శి ఎండీ సత్తార్ పాషా, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి మధు కృష్ణ మాట్లాడుతూ, వర్క్‌షాప్ స్టోర్స్‌లో 33 ఏళ్లుగా వృత్తినే దైవంగా భావిస్తూ క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేసి అధికారులు,



ఉద్యోగుల మన్ననలు పొందారని కొనియాడారు. టెక్నీషియన్లు, ఉద్యోగులకు అవసరమైన టూల్స్, షూస్, క్లాత్‌ను సకాలంలో అందజేస్తూ స్టోర్స్‌ను సుందరంగా, క్రమపద్ధతిలో నిర్వహించేవారని గుర్తుచేశారు. ఉద్యోగులకు అవసరమైన సలహాలు, సూచనలు అందించేవారని తెలిపారు. పదవీ విరమణ అనంతరం ఆయన కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు బి. వెంకట్రాం, యు. రమేష్ బాబు, భానుచందర్, ఎస్‌డీ. యాకుబుద్దీన్, జూనియర్ అసిస్టెంట్ జాన్ కెనడి, మెంగని అశోక్, బొజ్జ వెంకటస్వామి, శ్రీకాంత్ శర్మ, ప్రసాద్, మేకల గిరిబాబు, కాసర్ల మోహన్, సత్యనారాయణ, శ్రీమన్నారాయణ, పరశురాం, గోపీనాథ్, చందులాల్, బి. గోపాల్, చంద్రశేఖర్, అధర్, బాబుదిన్, ప్రభాకర్, ఎండీ రహీం, సలిగంటి శ్రీనివాస్, కిరణ్ కుమార్, కొప్పుల కుమార్, ఖాజా పాషా, నరేష్, రాజయ్య, బింగి గోపాల్, రెడ్డి బాలరాజు, టి. రాజు, పిఆర్‌సి రెడ్డి, రమేష్, బెల్లంకొండ, నరసింహారావు, శ్రీనివాస్, దుర్గ ప్రసాద్, హరీష్, గుమ్మడి వీరయ్య, చిరంజీవి, వెంకటేశ్వర్లు, సముద్రాల శ్రీనివాస్, గోపి, సమ్మయ్య, వెంకటేశ్వరరావు, బండి సంపత్, గౌస్ మహమ్మద్, జివిఎల్, డి. సమ్మయ్య, అజ్మీర కిషన్, ఎస్‌కే రియాజ్, మోహన్లాల్, యేసు రత్నం, నరేందర్, వాసంతిక, ఉమా స్పందన, సంధ్యారాణి, శ్రీకాంత్‌తో పాటు వివిధ ట్రేడ్ యూనియన్ల నాయకులు, కార్యకర్తలు, డీఎల్ఆర్ కార్మికుల పాల్గొన్నారు.

# సుజాతనగర్‌లో 'జీరో బిల్' దందా..!

- జీఎస్టీ పేరుతో వసూళ్లు.. బిల్లులు మాత్రం గల్లంతు
- నకిలీ వస్తువులతో వినియోగదారులకు కుచ్చుటోపీ
- బ్రాండెడ్ పేరుతో నాసిరకం సరుకు విక్రయాలు

**సుజాతనగర్, మే 30 (తెలంగాణ వాణి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్‌లోని కొన్ని ఎలక్ట్రికల్ షాపుల్లో జీరో బిల్లింగ్ దందా జోరుగా సాగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. లక్షల రూపాయల విలువైన ఎలక్ట్రికల్ సామగ్రిని విక్రయిస్తున్నప్పటికీ జీఎస్టీ బిల్లులు ఇవ్వకుండా వినియోగదారులను మోసం చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పేరుకు జీఎస్టీ పేరుతో అదనపు మొత్తాలను వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్నప్పటికీ, కొనుగోలు అనంతరం అధికారిక బిల్లులు ఇవ్వకుండా కేవలం తెల్ల కాగితాలపై కొటేషన్ రూపంలో వస్తువుల వివరాలు, రేట్లు మాత్రమే రాసి చేతులు దులుపు కుంటున్నట్లు సమాచారం. దీంతో కొనుగోలుదారులు వారంటీ, గ్యారంటీ, నాణ్యత వంటి అంశాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరోవైపు అసలైన కంపెనీ ఉత్పత్తుల మాదిరిగా కనిపించే నకిలీ వస్తువులను విక్రయిస్తూ ప్రజలకు



కుచ్చుటోపీ పెడుతున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఒకే బ్రాండ్ పేరుతో రెండు, మూడు రకాల నాణ్యత కలిగిన వస్తువులను విక్రయిస్తూ వినియోగదారులను అయోమయంలోకి నెట్టేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. అసలు కంపెనీ ఉత్పత్తి ఏది? నకిలీది ఏది? అనే విషయాన్ని గుర్తించడం సాధారణ వినియోగదారులకు కష్టంగా మారుతోంది. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన కొన్ని గుర్తింపు లేని కంపెనీల ఉత్పత్తులను ప్రముఖ బ్రాండ్ల పేరుతో ప్రచారం చేస్తూ విక్రయిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. తక్కువ ధరకు లభిస్తుందని చెప్పి నాసిరకం




వస్తువులను అంటగడుతున్నారని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది వ్యాపారులు సొంతంగా తయారు చేసిన వస్తువులను కూడా ప్రముఖ కంపెనీల ఉత్పత్తులుగా చూపించి విక్రయిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవహారంపై వాణిజ్య పన్నుల శాఖ, లీగల్ మెట్రాలజీ, వినియోగదారుల సంరక్షణ శాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి వాస్తవాలను వెలికి తీయాలని ప్రజలు కోరుతున్నారు. జీఎస్టీ బిల్లులు ఇవ్వకుండా పన్ను ఎగవేతకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్, పెండింగ్ ప్రాజెక్టులు వేగవంతం చేస్తాం : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

ఉమ్మడి పాలమూరు జిల్లాలో పాలమూరు రంగా రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుతో పాటు అన్ని పెండింగ్ ప్రాజెక్టు లు వేగవంతం చేసి చరిత్ర లో నిలిచి పోయే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేస్తుందని రాష్ట్ర నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం లో దేవరకద్ర మండలం లో 32.05 కోట్ల రూపాయలతో నిర్మాణం చేయనున్న అజిలాపూర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి ఆయన రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య శాఖ, పాడి అభివృద్ధి, క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీ హరి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ అజిలాపురం లిఫ్ట్ ఇరిగేషన్ పనులు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని,ఈ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ వలన అజిలా పురం, గద్దె గూడెం, వెంకటాయ పల్లి గ్రామాలకు 1400 ఎకరాల ఆయకట్టుకు కోయిల్ సాగర్ సోర్స్ నుంచి సాగు నీరు అందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణానికి ప్రాధాన్యత నిచ్చి ఉమ్మడి పాలమూరు జిల్లాలో పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు తో పాటు కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. పాలమూరు రంగా రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ 90 శాతం పూర్తి చేశామని చెప్పటం అబద్ధం అన్నారు ఒక్క ఎకరా ఆయకట్టుకు నీరు ఇవ్వలేదని అన్నారు. జూన్ 4, 5 తేదీల్లో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు తాను ఉమ్మడి జిల్లాలో నిర్మాణంలో ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులు,పెండింగ్ పనులు పరిశీలించి అవసరమైన నిధులు విడుదల చేయనున్నట్లు వెల్లడించారు. జూన్ 4 న జూరాల నుంచి ప్రారంభించి 4, 5 తేదీల్లో కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, నార్లాపూర్, ఉద్దండా పూర్ రిజర్వాయర్ లను సీఎం తాను పర్యటించి భూ సేకరణ,పెండింగ్ పనులకు ఎన్ని వేల కోట్ల నిధులైనా మంజూరు చేసి పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఇరిగేషన్ ప్రాజెక్ట్ ల నిర్మాణం భూ సేకరణకు,ఆర్అఆర్,పెండింగ్ బిల్లులు నిధులు విడుదల చేసి ఇరిగేషన్ ప్రాజెక్ట్ పెండింగ్. పనులు,పాలమూరు రంగా రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేస్తామని ఆయన పేర్కొన్నారు.

# పెద్దిలో అప్పలసూరిగా జగపతిబాబు




అప్పలసూరిగా 'పెద్ది'లో తన నటనతో ఆకట్టుకునేందుకు సిద్ధమయ్యారు నటుడు జగపతి బాబు . రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న జగపతిబాబు తన కెరీర్ గురించి మాట్లాడారు. మన కష్టానికి తగిన ఫలితం కచ్చితంగా లభిస్తుందన్నారు. సినిమా రంగంలో ఉన్నంత ఆనందం నాకు ఇంక ఎందులోనూ కనిపించదు. ఇందులో ఏదైనా సాధ్యమవుతుంది. సహజంగా నా జీవితంలో ప్రతిదీ ఆలస్యంగా వస్తుంది. కెరీర్‌లో కూడా మొదట ఫ్లాప్‌ల నుంచి హిట్‌లకు వచ్చాను. అందుకే పరాజయాలను పెద్దగా పట్టించుకోను. ఏదో ఒకరోజు విజయం తప్పక వస్తుంది నమ్ముతా. జీవితం మన అంచనాలకు అందదు. తర్వాత ఏం జరుగుతుందో ఎవరికీ తెలీదు. కానీ, ప్రతి ఒక్కరికి కష్టాలు కామన్‌గా ఉంటాయి. నేనూ ఎన్నో కష్టాలు పడ్డాను. ఇలా జరిగిందేంటని ఎప్పుడూ బాధపడలేదు. వాటి నుంచి ఏదో కొత్త పాఠం నేర్చుకున్నాను. కష్టానికి తగిన ప్రతిఫలం వస్తుందని ఎప్పుడూ నమ్ముతాను. బాధ వెనక సంతోషం కచ్చితంగా ఉంటుంది. నేను 2011 నుంచి 2013 వరకు ఎంతో బాధ అనుభవించా. దానికి తగిన సంతోషం ఇప్పుడు వచ్చింది. నా టైమ్ ఇప్పుడు స్టార్ట్ అయింది అనుకుంటున్నా అని జగపతి బాబు అన్నారు. సినిమాల విషయంలో ఎప్పుడూ ఒత్తిడికి గురి కాలేదని జగపతి బాబు ఈ సందర్భంగా తెలిపారు. ఫ్యామిలీ ఇష్యూ కాకుండా ఇంకా దేనిని పెద్ద సమస్యగా తీసుకోనని అన్నారు. 'పెద్ది'లో తనకు, రామ్ చరణ్‌కు మధ్య ఉండే బంధం అందరికీ నచ్చుతుందన్నారు. చరణ్ అన్ని సినిమాలకు కష్టపడతారని.. ఈ చిత్రంలో శరీరాకృతిని మార్చుకోవడం కోసం మరింత ఎక్కువ శ్రమించారని చెప్పారు.




# పెద్దిపై అసత్య ప్రచారం

## ఇద్దరు వ్యక్తులపై పోలీసులకు ఫిర్యాదు

'పెద్ది'పై అసత్య ప్రచారం చేస్తున్నారనే ఆరోపణలతో ఇద్దరిపై కేసు నమోదైనట్లు సమాచారం. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న ఈ సినిమా విషయంలో టీమ్ చాలా జాగ్రత్తలు తీసుకుంటోంది. తాజాగా దీనిపై ఆన్‌లైన్ వేదికగా అసత్య ప్రచారం చేస్తోన్న ఇద్దరి వ్యక్తులను గుర్తించి వారిపై ఫిర్యాదు చేసింది. గుంటూరు, హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు యువకులు 'పెద్ది'పై ఉద్దేశపూర్వకంగా సోషల్ మీడియాలో నెగెటివిటీ క్రియేట్ చేస్తున్నట్లు టీమ్ దృష్టికి వచ్చింది. దీంతో ఆధారాలను సేకరించిన చిత్రబృందం పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. ఇప్పటికే చిత్ర నిర్మాతలు ఈ సినిమాకు సంబంధించిన సన్నివేశాలు లీక్ కాకుండా జాగ్రత్తలు తీసుకున్న విషయం తెలిసిందే. సినిమా కాపీరైట్‌కు సంబంధించి చిత్ర నిర్మాణ సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారించిన మద్రాసు హైకోర్టు వెకేషన్ బెంచ్ తాజాగా మధ్యంతర ఉత్తర్వులిచ్చింది. ఈ సినిమాకు సంబంధించిన సన్నివేశాలు, పాటలు ఇంటర్నెట్‌లో అక్రమంగా అప్‌లోడ్ చేయడం, ప్రసారం చేయడం, కాపీ చేయడాన్ని నిరోధిస్తూ న్యాయస్థానం ఈ ఆదేశాలిచ్చింది. దీంతో ముందస్తు లీక్‌లు కాకుండా చర్యలు చేపట్టినట్లు అయింది. ఇప్పుడు ఇలా సోషల్ మీడియాలోనూ చిత్రబృందం యాక్టివ్‌గా ఉంటూ నిశితంగా పరిశీలించి నెగెటివిటీ రాకుండా జాగ్రత్తలు తీసుకోవడంతో ఫ్యాన్స్ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది




# క్రైమ్ థ్రిల్లర్‌గా మరీచిక

సంజయ్ అలియాస్ సంజు (విరాజ్ అశ్విన్) ఓ కెఫేని నిర్వహిస్తుంటాడు. అతణ్ని వెంకట లక్ష్మి (అనుపమ పరమేశ్వరన్) ప్రేమిస్తుంది. ఎప్పుడూ అతని కెఫే చుట్టూ తిరుగుతుంటుంది కానీ, తన మనసులోని ప్రేమని మాత్రం వ్యక్తం చేయలేక సతమతమవుతుంది. ఇంతలో వెంకట లక్ష్మికి లండన్ నుంచి వచ్చిన మరీచిక (రెజీనా కసండ్రా) పరిచయమవుతుంది. వెంకటలక్ష్మి కారణంగానే సంజుకి పరిచయం అవుతుంది మరీచిక. ఆ ఇద్దరి మధ్య తక్కువ సమయంలోనే సాన్నిహిత్యం పెరుగుతుంది. ఒకరినొకరు ప్రేమించుకుంటారు. ఊహించని రీతిలో ఆ ఇద్దరి ప్రేమకు వెంకటలక్ష్మి కూడా సాయం చేస్తుంది. కానీ, అంతలోనే సంజుని మరీచిక దారుణంగా చంపేస్తుంది. కళ్లారా ఆ హత్యని చూసిన వెంకటలక్ష్మి పోలీస్‌స్టేషన్‌కి చేరుకుని ఫిర్యాదు చేస్తుంది. అసలింతకీ ప్రేమించిన సంజుని మరీచిక ఎందుకు హత్య చేసింది? అసలు మరీచిక ఎవరు? సంజుపై ఉన్న ప్రేమతో వెంకటలక్ష్మి ఏం చేసింది? తదితర విషయాల్ని తెరపై చూసి తెలుసుకోవల్సిందే. ప్రేమ, ద్రోహం, ప్రతీకారంతో ముడిపడిన కథ ఇది. పేరుకు తగ్గట్టే ఎండమావుల్ని గుర్తు చేస్తుంటాయి ఇందులోని సంఘటనలు, పాత్రలన్నీ! సున్నితమైన ఓ ముక్కోణపు ప్రేమకథలా ప్రారంభమయ్యే సినిమా ఆ తర్వాత అనూహ్యమైన మలుపులతో ఓ క్రైమ్ థ్రిల్లర్‌గా మారిపోతుంది. ప్రధానమైన మూడు పాత్రలూ ఏది నిజం, ఏది అబద్ధం అనే ఉత్కంఠని రేకెత్తిస్తాయి. ఓ థ్రిల్లర్ కథని ప్రేమతో ముడిపెడుతూ రాసుకున్న తీరు ఆసక్తికరంగానే అనిపిస్తుంది. తెరపైన కథ చెప్పే విధానంలో ఎప్పటికప్పుడు మెరుపు వేగంతో మార్పులు చోటు చేసుకుంటాయి. కానీ, ఆ విషయంలో దర్శకుడు పాత పద్ధతుల్నే అనుసరించినట్టు ఈ సినిమా రుజువు చేస్తుంది. ఎ÷-లాష్‌బ్యాక్‌లో వెంకటలక్ష్మి పోలీస్ స్టేషన్‌కి వెళ్లి ఫిర్యాదు చేసేవరకూ కథ ఊపందుకోదు. అప్పటివరకూ సన్నివేశాలు ఎలాంటి అనుభూతిని పంచకుండా అలా సాగుతూనే ఉంటాయి. హాస్యం, ప్రేమకథల్లోని సంఘర్షణ, కెమిస్ట్రీ తెరపై కనిపించవు. విరామ సన్నివేశాల నుంచే సినిమా కాస్త ఆసక్తిని రేకెత్తిస్తుంది. ద్వితీయార్ధంలో వచ్చే మలుపులు సినిమాకి ప్రధాన ఆకర్షణ. అసలేది నిజమనే ఉత్సుకత రేకెత్తిస్తుంది. దర్శకుడు లాజిక్స్ గురించి పట్టించుకోనేలేదు. ఫిర్యాదు చేయడానికి వెళ్లిన వ్యక్తులు ఏ కథ చెబితే అది పోలీసులు విని అక్కడికక్కడే కేసుపై ఓ నిర్ణయానికొచ్చేస్తుంటారు. ఆ కేసులో ఉన్న వ్యక్తుల్ని, పరిసరాల్ని కనీసం ఆరా తీయడం కానీ, వివరాలు తెలుసుకోవడం కానీ కనిపించదు. దాంతో తెరపై జరిగే తతంగం అంతా నాటకీయంగానే అనిపిస్తుంది . మొత్తంగా ఈ కథలో థ్రిల్ ఉంది కానీ, తెరపైకి దాన్ని ఇంకాస్త బలంగా చూపించివుంటే బాగుండేది.




# జాసన్ సంజయ్ దర్శకుడిగా సిగ్మా

తమిళనాడు సీఎం, తమిళగ వెట్రి కజగం పార్టీ అధినేత విజయ్ కుమారుడు జాసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవుతున్న మొదటి సినిమా 'సిగ్మా' విడుదల తేదీ తాజాగా ఖరారైంది. వైవిధ్యమైన పాత్రలతో మెప్పిస్తున్న టాలీవుడ్ యంగ్ హీరో సందీప్ కిషన్ మరియు ఫరియా అబ్దుల్లా ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ హై-ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ చిత్రం జులై 31న ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున థియేటర్లలోకి రానుంది. ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఎ. సుబాస్కరన్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ మైండ్ గేమ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు స్టార్ మ్యూజిక్ డైరెక్టర్ ఎస్.ఎస్. తమన్ సంగీతం అందిస్తుండగా, ప్రవీణ్ కె.ఎల్. ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మనం కోల్పోయిన దాన్ని తిరిగి అదే స్థానంలో వెతుక్కోవడం, దానికోసం ఎంత మూల్యం చెల్లించాల్సి వచ్చింది అనే ఆసక్తికరమైన కాన్సెప్ట్ చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని చిత్ర యూనిట్ పేర్కొంది. కెనడాలోని టొరంటో ఫిల్మ్ స్కూల్‌లో ఫిల్మ్ మేకింగ్ కోర్స్ మరియు లండన్‌లో స్క్రీన్‌రైటింగ్ పూర్తి చేసిన జాసన్ సంజయ్, తన తండ్రి స్టార్ ఇమేజ్‌తో సంబంధం లేకుండా ఒక వైవిధ్యమైన కథాంశంతో మెగా ఫోన్ పట్టడం పరిశ్రమలో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఈ చిత్ర టీజర్ మరియు పోస్టర్లు సినిమాపై అంచనాలను భారీగా పెంచేశాయి. ఈ పాన్-ఇండియా ప్రాజెక్ట్ తెలుగు మరియు తమిళ భాషల్లో ఒకేసారి ప్రేక్షకుల ముందుకు రానుంది.




# దేవిశ్రీతో ప్రయాణం ముగిసినట్లేనా?

టాలీవుడ్ దర్శకుడు సుకుమార్- సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ కాంబినేషన్‌కు ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 'ఆర్య'తో మొదలైన వీరి ప్రయాణం 'రంగస్థలం', 'పుష్ప' వంటి ఇండస్ట్రీ హిట్స్ వరకు చేరి తెలుగు సినీ పరిశ్రమలో ఓ ప్రత్యేకమైన ముద్ర వేసింది. సుకుమార్ సినిమాలకు దేవిశ్రీ ఇచ్చిన సంగీతం అనేక సందర్భాల్లో సినిమాకే హైలైట్‌గా నిలిచింది. అందుకే ఈ కాంబోకు అభిమానుల్లో ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ ఏర్పడింది. ఇప్పటివరకు తన సినీ కెరీర్‌లో సుకుమార్ పూర్తి స్థాయిలో దేవిశ్రీ ప్రసాద్‌తోనే ప్రయాణించడం విశేషం. వీరిద్దరి మధ్య ఉన్న అండర్‌స్టాండింగ్, కథను సంగీతంతో మరింత ఎమోషనల్‌గా ఎలివేట్ చేసే తీరు ప్రేక్షకులను ఎప్పటికప్పుడు ఆకట్టుకుంది. అయితే ఇటీవల కాలంలో ఈ క్రేజీ కాంబినేషన్‌కు బ్రేక్ పడే అవకాశాలున్నాయంటూ ఫిలిం నగర్‌లో జోరుగా చర్చ సాగుతోంది. ముఖ్యంగా 'పుష్ప-2' నిర్మాణ సమయంలో ఇద్దరి మధ్య కొన్ని విభేదాలు తలెత్తినట్లు ప్రచారం జరిగింది. సినిమాలోని కొన్ని కీలక సన్నివేశాలకు దేవిశ్రీ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ విషయంలో సుకుమార్ పూర్తిగా సంతృప్తి చెందలేదని, అందుకే కొన్ని భాగాలకు ఇతర సంగీత దర్శకుల సహాయం తీసుకున్నారనే టాక్ ఇండస్ట్రీలో వినిపించింది. ఈ పరిణామం దేవిశ్రీ ప్రసాద్‌ను అసంతృప్తికి గురిచేసిందని, ఆ బాధను ఆయన ఓ ఈవెంట్‌లో పరోక్షంగా వ్యక్తం చేశారనే చర్చ కూడా జరిగింది. ఇప్పుడు అదే చర్చ మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా సుకుమార్ తెరకెక్కించబోయే తదుపరి భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు దేవిశ్రీ ప్రసాద్ స్థానంలో కొత్త సంగీత దర్శకుడిని తీసుకోబోతున్నారనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఇదే సమయంలో దేవిశ్రీ ప్రసాద్ 'ఎల్లమ్మ' సినిమాతో హీరోగా కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించబోతుండటం కూడా ఈ ప్రచారానికి మరింత బలం చేకూర్చింది. అంతేకాదు, పవన్ కళ్యాణ్ నటిస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రానికి దేవిశ్రీ పూర్తి స్థాయిలో సంగీతం అందించలేకపోయారని, అందుకే ఆ బాధ్యతలను థమన్‌కు అప్పగించారనే ప్రచారం కూడా ఇండస్ట్రీలో వినిపిస్తోంది. ఒకప్పుడు వరుసగా దేవిశ్రీతో పనిచేసిన పలువురు స్టార్ దర్శకులు ఇప్పుడు ఇతర సంగీత దర్శకుల వైపు మొగ్గు చూపుతుండటంతో.. సుకుమార్ కూడా అదే దారిలో వెళ్తారా అనే ఆసక్తి నెలకొంది. ప్రస్తుతం రామ్ చరణ్ - సుకుమార్ సినిమా ఇంకా స్క్రిప్ట్ దశలోనే ఉందని సమాచారం. కథ పూర్తిగా సిద్ధం కాకముందే సంగీత దర్శకుడిని ఫైనల్ చేసే పరిస్థితి లేదని తెలుస్తోంది.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com